www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం




epaper.aakshitha.com
akshithanews akshithatelugudaily

సంపుటి : 14 సంచిక : 184 | శుక్రవారం 1, మార్చి 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00



## బీఆర్ఎస్‌కు బిగ్ షాక్.. ఎంపీ రాజీనామా.. ఆ పార్టీలో చేరిక..


వార్త 2లో



## పార్లమెంట్ ఎన్నికల్లో ఆ పార్టీని ఒక్క సీటు గెలవనీయబోం

బీఆర్ఎస్ వైఖరిని ప్రజలు అసహ్యించుకుంటున్నారని.. పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క ఎంపీ సీటును గెలవనీయబోమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించి తీరుతామని.. ఇది దొరల ప్రభుత్వం కాదు.. ఇందిరమ్మ రాజ్యం అన్నారు.

వార్త 2లో



# నిరుద్యోగులకు గుడ్ న్యూస్..

## మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల



హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :

**ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు శుభవార్త. రాష్ట్ర ప్రభుత్వం 11,062 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసేందుకు గురువారం డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసింది. విద్యాశాఖ అధికారులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య హాజరయ్యారు. 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి రేవంత్ నోటిఫికేషన్ విడుదల చేశారు.**

ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం గత ప్రభుత్వం 5,089 పోస్టులతో 2023 సెప్టెంబరు 6వ తేదీన నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. దీనిని ప్రస్తుత ప్రభుత్వం రద్దు చేసింది. అయితే గత ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసినప్పుడు సుమారు 1.77 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. గత నోటిఫికేషన్ ఇచ్చినప్పుడు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదని ప్రభుత్వం స్పష్టం చేశారు. గత నోటిఫికేషన్‌ను రద్దు చేసిన అనంతరం.. రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం మెగా డీఎస్సీ నిర్వహిస్తామని ప్రకటించింది. ఈ మేరకు కొత్తగా మరో 5,973 ఖాళీ పోస్టుల భర్తీకి ఆమోదం తెలిపింది. వీటితో కలిపి మొత్తం పోస్టుల సంఖ్య 11,062కు చేరింది.



# మల్కాజ్‌గిరిలో పోటీ చేసి తేల్చుకుందామా..?

## సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాల్..

హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :

సీఎం రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. ఎమ్మెల్యే పదవికి తాను రాజీనామా చేస్తాను. సీఎం పదవికి రేవంత్ రాజీనామా చేయాలి. మల్కాజ్‌గిరి ఎంపీ స్థానంలో ఇద్దరం పోటీ చేద్దాం. మీ సిట్టింగ్ సీటు మల్కాజ్‌గిరిలోనే తేల్చుకుందాం.. సేఫ్ గేమ్ వద్దు.. డైరెక్ట్ ఫైట్ చేద్దామంటూ రేవంత్‌కు కేటీఆర్ సవాల్ విసిరారు. గతంలోనూ రేవంత్ సవాల్ చేసి పారిపోయారు. కొడంగల్, జీహెచ్ఎంసీ ఎన్నిక ల్లో సవాల్ చేసి రేవంత్ పారిపోయారు. సవాల్ చేసి పారిపోయే రేవంత్ రెడ్డి మాట కు విలువేముంది..? తనది మేనేజ్‌మెంట్ కోటా అయితే.. రాహుల్, ప్రియాంక గాంధీది ఏం కోటా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. రేవంత్‌ది పేమెంట్ కోటా.. డబ్బులిచ్చి పదవి తెచ్చుకున్నారు. పేమెంట్ కోటా కాబట్టే రేవంత్ ఢిల్లీకి పేమెంట్ చేయాలి. బిల్డర్లు, వ్యాపారులను బెదిరించి ఢిల్లీకి రేవంత్ కప్పం కట్టాలి. రేవంత్ సెస్‌పై త్వరలో బిల్డర్లు, వ్యాపారులు రోడ్డెక్కుతారు అని కేటీఆర్ పేర్కొన్నారు. మా ప్రభుత్వంలో కొన్ని తప్పులు జరిగి ఉండొచ్చు. ప్రభుత్వంలో అన్నీ సీఎం, మంత్రులకు తెలియాలని లేదు. తప్పులు జరిగాయనుకుంటే విచారించి చర్యలు తీసుకోండి. మార్చి 2 నుంచి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిత్వాలపై కసరత్తు చేస్తాం. ఎంపీ అభ్యర్థిత్వాలపై కేసీఆర్ సమావేశాలు నిర్వహిస్తారని కేటీఆర్ తెలిపారు.

# ధరణి మార్గదర్శకాలు విడుదల..

## కీలక బాధ్యతలన్నీ కలెక్టర్లకే..

హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :

తెలంగాణలో ధరణి సమస్యల పరిష్కారానికి రేవంత్ ప్రభుత్వం గైడ్ లైన్స్ విడుదల చేసింది. ఈ మేరకు కలెక్టర్లకు సీసీఎల్ఏ మార్గదర్శకాలు సూచించింది. మార్చి ఒకటి నుంచి మార్చి 9 వరకు ధరణి సమస్యలను పరిష్కారించేందుకు రాష్ట్రవ్యాప్తంగా సదస్సులు నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో 24వ తారీఖున ధరణిపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన రివ్యూలో ధరణి అప్లికేషన్లను వెంటనే క్లియర్ చేయాలని ఆదేశించింది. అందుకు అనుగుణంగా ధరణి కమిటీ కొన్ని సూచనలు చేసింది. తహశీల్దార్, ఆర్డీవో, అడిషనల్ కలెక్టర్లు, కలెక్టర్ల సమక్షంలో కమిటీలు పని చేస్తాయి. టైం లైన్ విధించి ఆ లోపు పెండింగ్ అప్లికేషన్ల ను క్లియర్ చేయాలని ఆదేశించింది. కరెక్షన్ చేసిన అప్లికేషన్ల వివరాలను ఎలక్ట్రానిక్స్ రికార్డ్స్ లో భద్రపరచాలని సూచించింది. ధరణి అడ్డం పెట్టుకొని ఆక్రమించిన ప్రభుత్వ భూముల విషయంలో కఠినంగా వ్యవహరించాలి. ఆధార్ నెంబర్ మిస్ మ్యాచ్, రైతుల పేర్లు తప్పుగా ఉండి ఆగిపోయిన అప్లికేషన్లు, ఫొటో మిస్ మ్యాచ్ వంటి పెండింగ్ అప్లికేషన్లను సత్వరమే పరిష్కరించాలి. అసైన్డ్ ల్యాండ్‌ల సమస్యలు పరిష్కరించాలి. పాస్ బుక్ కరెక్షన్స్, పాస్ బుక్ లో మిస్ అయిన పేర్లు సర్వే నెంబర్లు, కాటా మర్జింగ్, ఒక మండల ఆఫీసులో తహశీల్దార్, డిప్యూటీ తహశీల్దార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లతో కలిపి టీంలు ఏర్పాటు చేయాలి. పెండింగ్ అప్లికేషన్లను మోజుల వైస్ విభజించాలి.



# పోరుబిడ్డకు...ఓరుగల్లు ఎంపి బరిలో డా. రమేష్

- కాంగ్రెస్ పెద్దల మదిలో డా. రమేష్
- ఉద్యమాల ఉద్దండుడికి చోటు
- సర్వేల్లోనూ ప్రధానంగా రమేష్ పేరు
- టిక్కెట్ దక్కితే... విజయబావుటే







వరంగల్, అక్షిత బ్యూరో :

**పోరాటాల పురిటిగడ్డ...ఓరుగల్లు... ఉద్యమాల కేంద్ర బింధు వు. ఉద్యమాల ఖిల్లా.. ఓరుగల్లు ఖిల్లా. చారిత్రక సంపద, సౌ భాగ్యం, ప్రాశస్త్యం, కళా సంపదతో తూలాడుతున్న మహా నగరం. నాడు కాకతీయ సామ్రాజ్యానికి రాజధానిగా, కాకతీయులు నిర్మించిన స్మారక కట్టడాల్లో కోటలు, సరస్సులు, దేవాలయాలు, రాతి ద్వారాలతో ప్రస్తుత నగరం ప్రసిద్ధ పర్యాటక ఆకర్షణగా నిలిచింది. కాకతీయ కళా తోరణం ప్రభుత్వ అధికారిక చిహ్నంలో చేర్చబడింది. అలాంటి చారిత్రాత్మకమైన... ప్రాశస్త్యమైన ఓరుగల్లు ప్రాంతానికి చెందిన బిడ్డ డా.బొంగు రమేష్ (బరిగెల)కు హస్తం వెన్నుదన్నుగా నిలవనుంది.**

కాంగ్రెస్ అధిష్టానం పెద్దల మదిలో ఉద్యమ వీరుడు... ఓ గౌరవ ప్రదమైన డాక్టర్ వృత్తి, స్థానికుడు, ఎస్సీ మాదిగ సామాజిక వర్గానికి చెందిన తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, ఉస్మానియా జనరల్ హాస్పిటల్ ప్రొఫెసర్ డా రమేష్ ను వరంగల్ పార్లమెంట్ బరిలో నిలిపేందుకు కాంగ్రెస్ పెద్దలు యోచిస్తుంద్రు. అలుపెరుగని ఉద్యమనేత... నాడు తెలంగాణ ఉద్యమంలోనూ... నేడు వైద్య ఉద్యోగుల సమస్యల సాధనకు అవిశ్రాంత పోరు సలుపుతున్న బిడ్డ. విద్యార్థి దశ నుంచే లీడర్ లక్షణాలను పుణికి పుచ్చుకున్న ఉద్దండుడు. నాలుగున్నర కోట్ల ప్రజల ఆకాంక్షలకై గల్లీ నుంచి ఢిల్లీ దాకా సాగిన తెలంగాణ సంగ్రామంలో తెలంగాణ జాక్ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాంకు వెన్నుదన్నుగా... అత్యంత సన్నిహితుడిగా.. .తెలంగాణ ప్రభుత్వ డాక్టర్స్ జాక్ కు పురుడు పోసి ఉద్యమకెరటంగా ప్రజ్వలించాడు. ఉద్యమం సాగిస్తున్న వైద్య ఉద్యోగులపై నాటి పాలకులు ఉక్కుపాదం మోపినప్పటికి తమదైన శైలిలో తెలంగాణ ఉద్యమానికి ఊపిరిగా జవసత్వాలు ఉదాడు. దీక్షలు సాగించి సకలజనుల సమ్మె, సాగర హారం తదితర అన్నీ ఉద్యమాలకు డాక్టర్స్ జాక్ చైర్మన్‌గా... మిగతా 8లో

# బీఆర్ఎస్ కు బిగ్ షాక్..
# ఎంపీ రాజీనామా..
# ఆ పార్టీలో చేరిక..

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

తెలంగాణలో అధికారం కోల్పోయి ప్రతిపక్ష స్థానానికి పరిమితమైన బీఆర్ఎస్ కు వరస షాక్ లు తగులుతున్నాయి. గులాబీ పార్టీ నుంచి బీజేపీ, కాంగ్రెస్ లోకి చేరుతున్న వారి సంఖ్య రోజు రోజుకు పెరిపోతోంది. తాజాగా నాగర్ కర్నూల్ బీఆర్ఎస్ ఎంపీ రాములు, ఆయన కుమారుడు భరత్ లు బీజేపీలో చేరారు. ఇంఛార్జ్ తరుణ్ చుగ్, కేంద్రమంత్రి రాజీవ్ చంద్రశేఖర్ సమక్షంలో కాషాయ జెండా కప్పుకున్నారు. పార్టీ సభ్యత్వం అందుకున్నారు. వీరితో పాటు లోక్ నాథ్ రెడ్డి, రఘునందన్ రెడ్డి, పురుషోత్తం రెడ్డిలు బీజేపీలోకి చేరారు. ఈ సందర్భంగా తెలంగాణ బీజేపీ ఇన్‌ఛార్జ్ తరుణ్ చుగ్ మాట్లాడుతూ మచ్చలేని మనిషి ఎంపీ రాములు అని కొనియాడారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో ఆ పార్టీని ఒక్క సీటు గెలవనీయబోం

భద్రాద్రి కొత్తగూడెం,అక్షిత ప్రతినిధి :

బీఆర్ఎస్ వైఖరిని ప్రజలు అసహ్యించుకు ంటున్నారని.. పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క ఎంపీ సీటును గెలవనీయబోమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హెచ్చ రించారు. అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించి తీరుతామని.. ఇది దొరల ప్రభుత్వం కాదు.. ఇందిరమ్మ రాజ్యం అన్నారు. గురువారం నాడు కొత్తగూడెంలో పర్యటించారు. ఈ సం దర్భంగా మంత్రి పొంగులేటి మీడియాతో మాట్లాడుతూ... ఇందిరమ్మ రాజ్యంలో గత ప్రభుత్వ దోపిడీ, దౌర్జన్యాలకు అడ్డుకట్ట వేశామని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారెంటీల్లో 4 హామీలను అమల్లోకి తీసుకువచ్చామని తెలిపారు.

**ఉద్యోగాలు ఇచ్చి తీరుతాం**

మహిళలకు మహాలక్ష్మి హామీలో భాగంగా ఉచిత బస్సు, రూ.10 లక్షల మెడికల్ బీమా, రూ.500 గ్యాస్, రూ.200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని అన్నారు. మూడు నెలల్లో 25 వేల ఉద్యోగాలు, మెగా డీఎస్సీకి నోటిఫికేషన్ వేశామని చెప్పారు. 2 లక్షల ఉద్యోగాలు ఇచ్చి తీరుతాం, పేపర్ లీకేజీలు లేని పరీక్షలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వాల వైఫల్యాలపై శ్వేత పత్రాల్లో అసెంబ్లీ సాక్షిగా గత ప్రభుత్వ అవినీతిని బహిరంగ పరిచా మని అన్నారు. తాము కాళేశ్వరం వెళ్తే కేసీఆర్ దుర్భాషలాడారని.. ఇప్పుడు బీఆర్ఎస్ నేతలు ఎందుకు వెళ్తున్నారని ప్రశ్నించారు. ప్రజలకు నిత్యం సీఎం సహా ప్రతి మంత్రి అందుబాటులో ఉంటామని అన్నారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ తెలంగాణ నుంచి పోటీ చేస్తారని.. ప్రధాని పదవి చేపడతారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

# మార్చి రెండున వరంగల్ కు రానున్న సినీ హీరో గోపీచంద్

అక్షిత న్యూస్ రాయపర్తి

మార్చి రెండవ తేదీన సినీ హీరో గోపి చంద్ వరంగల్ కు రానున్నట్లు గోపీచంద్ ఫాన్స్ అసోసియేషన్ వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు భూక్య అనిల్ నాయక్ తెలిపారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ భీమా సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ హన్మకొండలోని కాకతీయ డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ఈవెంట్ కు వచ్చే వారికి ఉచితంగా పాసులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈవెంట్ ఎంట్రీ పాసులు కావాల్సిన వారు 9704873723 నెంబర్ కు సంప్రదించాలని కోరారు. ఈ సమావేశంలో గోపీచంద్ ఫాన్స్ అసోసియేషన్ ప్రతినిధులు భూక్య నరసింహ, ఓరుగంటి గణేష్, హరీష్ రెడ్డి, రూపేష్ రెడ్డి, గోపాల్, మోతిలాల్ తదితరులు పాల్గొన్నారు.

# మెగా డీఎస్సీ ప్రకటించడం హర్షణీయం.

## యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు సాల్వేరు ప్రవీణ్ కుమార్.

నకిరేకల్ అక్షిత ప్రతినిధి



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 83 రోజులలోనే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ప్రకటించడం హర్షణీయమని యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు సాల్వేరు ప్రవీణ్ కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మెగా డీఎస్సీ ద్వారా 33 జిల్లాల్లో ఖాళీగా ఉన్న 11,062 పోస్టులను భర్తీ చేయడం కోసం పూనుకోవడం నిరుద్యోగ యువతీ, యువకులకు శుభవార్తేనని ఆయన అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా రంజక పాలనకు, ప్రజా ప్రభుత్వానికి నిదర్శనం అని ఆయన అన్నారు. పదేళ్లు పాలించిన గత ప్రభుత్వం ఓట్ల కోసం ఎన్నికల ముందు 5,089 పోస్టులకు నోటిఫికేషన్ వేసి నిరుద్యోగ యువతీ యువకులను మోసం చేసిందని ఆయన ఆరోపించారు. నిరుద్యోగ యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

అక్షిత న్యూస్ రాయపర్తి

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సన్నూరులో గురువారం రోజు నిర్వహించిన స్వయం పరిపాలన దినోత్సవంలో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులుగా వ్యవహరించి అద్భుతంగా పాఠ్యాంశాలను బోధించి ఉపాధ్యాయుల ప్రశంసలు అందుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు తాండ్ర ప్రభాకర్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని ఒక్కరోజు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా బాదావత్ అనిల్ డిఇఓగా బాదావత్ గణేష్ వ్యవహరించారు. మిగతావారు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేసి వారిని ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సిహెచ్ కృష్ణమూర్తి బి శశిధర్ కుమార్ జి పురుషోత్తమ రెడ్డి ఏ విజయలక్ష్మి ఎల్ రజిత జై మధుబాబు ఎస్ రజిత పాల్గొన్నారు .



# అక్షిత ఎఫెక్ట్
# స్టోన్ క్రషర్ ఫిర్యాదుపై పరిశీలిస్తున్న, తహసిల్దార్ రెవెన్యూ అధికారులు....









www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
27 Feb 2024 - Page 14

మంగళవారం, 27 ఫిబ్రవరి 2024

స్టోన్ క్రషర్ వల్ల గ్రామ ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు....

స్టోన్ క్రషర్ ను వెంటనే మూసివేయాలి....

స్థానిక తహసిల్దార్ కు జిల్లా అధికారులకు వినతి....

జనగామ ,అక్షిత ప్రతినిధి:

జనగామ జిల్లా ,బచ్చన్నపేట మండలంలోని, బసిరెడ్డిపల్లి గ్రామ సమీపంలో స్టోన్ క్రషర్ వల్ల

**మా పంటలు ఖరాబ్ అవుతున్నాయి...**

**క్రషర్ దుమ్ముతో భరించలేకపోతున్నాం...**

**స్టోన్ క్రషర్ ను వెంటనే మూసివేయాలి....**

జనగామ ,అక్షిత ప్రతినిధి:

జనగామ జిల్లా ,బచ్చన్నపేట మండలంలోని, బసిరెడ్డిపల్లి గ్రామ సమీపంలో స్టోన్ క్రషర్ వల్ల ఇబ్బందులకు గురవుతున్నామని నల్ల మల్లయ్య, లక్ష్మయ్య స్థానిక తహసిల్దార్ విశాలాక్షికి, కలిసి వినతి పత్రం ఇచ్చిన విషయంపై బసిరెడ్డిపల్లి గ్రామ సమీపంలో స్టోన్ క్రషర్ భారీ యంత్రాలతోనే డ్రిల్లింగ్, బ్లాస్టింగ్ చేయడం వల్ల బసిరెడ్డి పల్లి గ్రామ ఎస్సీ కులాలకు చెందిన ఇండ్లు ధ్వసం అవ్వడంతో పాటు ,వాటి నుండి వచ్చే శబ్దాల వల్ల ఆరోగ్య సమస్యలు, కంకర గా మార్చే క్రమంలో సన్నటి దుమ్మురేణులు గాలిలో కలిసి, వాటిని పీల్చుకోవడం ద్వారా ఊపిరితిత్తులు పాడయే ప్రమాదం ఉందని అన్నారు. రైతుల పంట పొలాలు పూర్తిగా దుమ్ముతో నిండిపోయి ఎలాంటి పంటలు కూడా పండకపోవడంతో మేము తీవ్ర నష్టాల్లో కూరుకు పోతున్నామని తమ గోడును రెవెన్యూ అధికారులకు విన్నవించుకున్నారు. అనంతరం తహసిల్దార్ విశాలాక్షి మాట్లాడుతూ రెండు రోజులుగా క్రషర్ పరిశీలన, బసిరెడ్డి పల్లె గ్రామ రైతుల పంట నష్ట విషయాలపై స్థానిక గ్రామపంచాయతీలో ఒక్కొక్క రైతును పిలిచి వారి యొక్క సమస్యలను ఆర్ ఐ శ్రీనివాస్ డిప్యూటీ తాసిల్దార్ లు లిఖితపూర్వకంగా వారు చెప్పిన వివరాలన్నింటిని, జనగామ ఆర్డీవో దృష్టికి తీసుకు వెళ్తామని తహసిల్దార్ తెలిపారు. గ్రామ రైతులు మాత్రం క్రషర్ వల్ల పంట పొలాలు ఇండ్లు దుమ్ము దూళి బలమైన శబ్దాలతో, మా ఇండ్లన్నీ బీటలు వారుతున్నాయని, క్రషర్ ను తీసివేయాలని విచారణ అధికారులతో విన్నవించుకున్నారు...

# నిరుద్యోగులను నిరాశపర్చిన మెగా డిఎస్సీ

## - 4 లక్షల మందికి 11,062 పోస్టుల నియామకమా

## - బీఎస్పీ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని

నకిరేకల్ అక్షిత ప్రతినిధి



మెగా డీఎస్సీ నోటిఫికేషన్ చాలా మంది బీఎడ్ అభ్యర్థులకు నిరాశ మిగిల్చిందంటూ బీఎస్పీ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని అన్నారు.11,062 పోస్టుల నియామకానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. అయితే దాదాపు 4 లక్షల మంది బీఎడ్ అభ్యర్థులకు కేవలం 2692 స్కూల్ అసిస్టెంట్ పోస్టులే ప్రకటించడం అన్యాయమన్నారు. ఈ పోస్టుల సంఖ్యను పెంచాలని కోరారు. గత ప్రభుత్వం కేవలం మూడు సార్లే టెట్ నిర్వహించిందని, మీరు ఏటా రెండు సార్లు చేపట్టాలని మేడి ప్రియదర్శిని కోరారు.నిరుద్యోగులు తన దృష్టికి తీసుకొచ్చిన కొన్ని అంశాలను పరిశీలించాలని కోరారు. బీఎడ్ చేసిన వారు పాఠశాల విద్యా శాఖలో కేవలం స్కూల్ అసిస్టెంటుకు మాత్రమే అర్హులు. వాళ్ల సంఖ్య దాదాపుగా నాలుగు లక్షలు ఉన్నది. కాని కేవలం 2629 పోస్టులే ప్రకటిస్తున్నట్లుగా వార్తలొస్తున్నయి. ఈ పోస్టులు ఎలాగైనా పెంచే విధంగా చూడగలరని అన్నారు. గత ప్రభుత్వం కేవలం మూడు సార్లే టెట్ నిర్వహించింది. నిజానికి టెట్ సంవత్సరానికి రెండు పర్యాయాలు నిర్వహించాలి. ఈ సారి కూడా టెట్ నిర్వహించి నోటిఫికేషన్ వేయడం చేస్తే బాగుంటుంది. లేదా టెట్, డీఎస్సీ రెండూ ఒకే సారి కూడా చేస్తే చాలా మందికి అర్హత వచ్చే అవకాశం ఉంది. ఆన్లైన్ కాబట్టి పెద్దగా సమస్య ఉండక పోవచ్చు. ఎస్జీటీ నుండి స్కూల్ అసిస్టెంటు ప్రమోషన్లలో నిష్పత్తి ప్రస్తుతం 70:30 ఉంది. అంటే 70 శాతం పదోన్నతి, 30 శాతం డైరెక్టు రిక్రూట్మెంట్. దీని వల్ల బీఎడ్ అభ్యర్థులకు పోస్టులు తక్కువ కావడమే కాకుండా సంస్థలో లతిబిజ్డంతిబా దెబ్బతినే ప్రమాదం ఉంది. అందుకే కొన్ని గురుకులాల్లో లాగా ఈ నిష్పత్తిని 50:50 లాగా సర్వీసు రూల్సు మారిస్తే అందరికీ లాభమైతది. చాలా కాలంగా ఆర్ట్, క్రాఫ్ట్, మ్యూజిక్, లైబ్రేరియన్, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ రిక్రూట్మెంట్ ప్రభుత్వ పాఠశాలల్లో ఆగి పోయింది. వీళ్లను ఎంత అర్జంటుగా రిక్రూట్ చేస్తే (ప్రతి స్కూల్కు ఒకరు) అంత మంది తెలంగాణ బిడ్డలు సృజనాత్మకంగా, ఆరోగ్యంగా తయారవుతారు. పాఠశాలల్లో మానసిక నిపుణులను ను నియమిస్తే తప్పకుండా విద్యార్థులపై ఒత్తిడి తగ్గి ఆత్మహత్యలు గణనీయంగా తగ్గే అవకాశముంది. డీఎస్సీ 2008 అభ్యర్థులు న్యాయం కోసం తొక్కని గడప లేదు. వారికి పక్క రాష్ట్రంలో న్యాయం జరిగింది. మన దగ్గర కూడా వాళ్ల కన్నీళ్లను తుడిచే ప్రయత్నం చేయగలరు. గురుకులం ఆశావహులు బ్యాక్ లాగ్ ఖాళీలను ఎలాగైనా నివారించేందుకు 'అవరోహణ క్రమంలో' రిక్రూట్మెంట్కు సంబంధించి ప్రభుత్వం నుండి శుభవార్త కోసం ఎదురు చూస్తున్నారని ఆమె వివరించారు.

# స్వయం సహాయక సంఘ సభ్యులకు శిక్షణ

అక్షిత న్యూస్ రాయపర్తి



మండలంలోని స్వయం సహాయక సంఘాలలో సభ్యులుగా ఉన్న ప్రతి పేద మరియు మధ్యతరగతి మహిళలను గుర్తించి వారినికేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో సంపన్నులుగా చేయుటకు వారి నైపుణ్యాలకు అనుగుణంగా వివిధ రకాల వ్యాపారాలు చేసుకొనుటకు బ్యాంక్ ల ద్వార, స్త్రీనిది ద్వార , మండల సమాఖ్య సామాజిక పెట్టుబడి నిధి (%జ×ఖీ%) ద్వార లేదా వారి సొంత నిధుల ద్వార కావాల్సిన పెట్టుబడి ఋణాలను స్వయం సహాయక సంఘ సభ్యులకు సకాలంలో అందించుట మరియు సభ్యులు ఎంపిక చేసుకునే వ్యాపారంలో వారికి కావాల్సిన సలహాలు సూచనలు ఇవ్వడం వారి నైపుణ్య అభివృద్ధి కోసం వారికి కావాల్సిన శిక్షణలు ఇప్పించడమే కాకుండా మార్కెటింగ్ సౌకర్యం కల్పించుటకు కావాల్సిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ జిల్లా కార్యాలయం ద్వార మండల కేంద్రానికి %ఋు% లుగా విచ్చేసిన వోసుకుల ప్రేమ్ రాజు (అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ బ్యాంక్ లింకేజి ) గ్రామైఖ్య స0ఘాల సహాయకులకు (విఓఏ లకు) వివరించడమైనది.లక్ పత్ ది ది అనే పథకం భారతదేశంలో పార్లమెంట్ లో చర్చించి ఆమోదం పొంది భారత రాష్ట్రపతి చేతుల మీదుగా 2023 డిసెంబర్ 23న రాజస్థాన్ రాష్ట్రంలో ప్రారంబించడం జరిగిందని దిని ప్రధాన ఉద్దేశం దేశంలోని స్వయం సహాయక సంఘ సభ్యులను లక్షదీకారులను చేయడమే అని సంఘాలలో సభ్యులుగా ఉన్న మహిళా యొక్క సంవత్సర ఆదాయం సంవత్సరానికి కనీసం లక్ష రూపాయలు వచ్చే విధంగా వివిధ రకాల వ్యాపారాలు చేయుటకు , కావాల్సిన శిక్షణలు ప్రభుత్వం ద్వార ఇవ్వబడతయని వారు తెలిపారు. ఈ పథకం ద్వారా మహిళలకు వడ్డీ లేని రుణాలను బ్యాంకుల ద్వారా అందించడంతోపాటు ఎల్ఈడి బల్బులు సాంకేతిక పరిజ్ఞానం వాటిపై శిక్షణను ఇప్పిస్తూ మార్కెటింగ్ సౌకర్యాలను కల్పిస్తారని అన్నారు. ఈ కార్యక్రమమంలో ఏపిఎం కిరణ్ కుమార్, వి ప్రేమ్ రాజు ,కమ్యూనిటి కో ఆర్డినేటర్లు మరియు వివో ఏలు పాల్గొన్నారు.



# దళిత జన సంక్షేమ సంఘం మండల అధ్యక్షునిగా మేడ బాబు



అక్షిత న్యూస్ రాయపర్తి

దళిత జన సంక్షేమ సంఘం మండల అధ్యక్షునిగా మండలంలోని తిరుమలాయపల్లి గ్రామానికి చెందిన మేడ బాబును గురువారం ఆ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు గబ్బెట బాబు నియమించారు నియమించారు. రాష్ట్ర అధ్యక్షుని చేతుల మీదుగా నియామక పత్రాన్ని మేడ బాబు అందుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షునిగా నియామకమైన మేడ బాబు మాట్లాడుతూ తనపై నమ్మకంతో అధ్యక్షునిగా నియమించడం సంతోషకరం అన్నారు. దళితుల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానన్నారు. తనకు పదవి అప్పగించిన గబ్బెట బాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీశ్రీశ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయ - నిర్మాణానికి రూ.2లక్షల 50వేలు విరాళం అందజేత

## - వైస్ ఎంపీపీ పానగంటి వెంకన్న గౌడ్ రజిని దంపతులు

మండలంలోని నరసింహుల గూడెం గ్రామ స్థానికుల కోరిక మేరకు గురువారం కంఠ మహేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి నాంపల్లి వైస్ ఎంపీపీ పానగంటి వెంకన్న గౌడ్ రజిని దంపతులు రూ.2లక్షల 50వేలు విరాళంగా స్థానికులకు అందజేశారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ కంఠమహేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి విరాళం అడగగానే కాదనకుండా మా కోరిక మేరకు అందజేసిన వైస్ ఎంపీపీ పానుగంటి వెంకన్న గౌడ్ రజినీ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి జెడ్పిటిసి ఏవి రెడ్డి స్థానిక మాజీ సర్పంచ్ కాటం వెంకటయ్య, నాగరాజు శివరాజ్ గౌడ్, వెంకటరెడ్డి, స్వామి, మహేష్, లక్ష్మయ్య, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.



FORM IV
(See Rule 8)

Statement about Ownership and other particulars about Newspaper **AKSHITHA TELUGU DAILY** to be published in the first issue every year after last day of February.

1. Place of publication : **NALGONDA**

2. Periodicity of its publication : TELUGU DAILY (M)

3. RNI Registration No. : APTEL/2011/37073

4. Printer's Name : **MATHANGI GURUVAIAH**

Nationality : INDIAN

Address : 7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda Dt. Telangana 508207

5. Publisher's Name : **MATHANGI GURUVAIAH**

Nationality : INDIAN

Address : 7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda Dt. Telangana 508207

6. Editor's Name : **MATHANGI GURUVAIAH**

Nationality : INDIAN

Address : 7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda Dt. Telangana 508207

7. Names and address of Individuals who own the news paper and partners of share holders holding more than one percent of the total capital : **MATHANGI GURUVAIAH** 7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda Dt. Telangana 508207

I, **MATHANGI GURUVAIAH** here by declare that the particulars given above are true to the best of my knowledge and belief.

Sd/-
Place: NALGONDA
Date : 29.02.2024
**MATHANGI GURUVAIAH**
Publisher


# దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది



## శ్రీ అభయాంజనేయ స్వామి కృపతో ప్రజలందరూ బాగుండాలి

### మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్



**కోదాడ అక్షిత ప్రతినిధి**

దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. గురువారం మోతే మండలం హుస్సేన్ బాద్ గ్రామంలో శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ..ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి అని అయన అన్నారు. శ్రీ అభయాంజనేయ స్వామి కృపతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆయన అన్నారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం హనుమాన్ యూత్ సభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ ని



ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు శీలం సైదులు, ఎంపిటిసి ఉషా సంజీవ రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు సుధాకర్, దేవుల, లచ్చయ్య, లింగయ్య, బైరపంగు సుధాకర్, ఆల్దాస్ వెంకన్న, హనుమాన్ యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# బాలాలే బడిపంతులు అయిన వేళ....





**మునుగోడు, అక్షిత ప్రతినిధి:**

బాలల్లే బడిపంతులు అయిన వేల మండల పరిధిలోని కాశవారిగూడెంలో స్వపరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులుగా తామేఉదయం 9:30 గంటలకు ప్రార్ధనతో పాఠశాలను ప్రారంభించి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులుగా తమకు కేటాయించిన విషయాల వారీగా విద్యార్థులకు ఎంతో చక్కని బోధనను అందిస్తూ ఆనందంగా ఉత్సాహంగా గడిపేశారు తదనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఓగోటి శంకర్ మరియు ఉపాధ్యాయురాలు పి.జ్యోతి చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులుగా సెలెక్ట్ అయిన విద్యార్థిని విద్యార్థులకు వారికి బహుమతి ప్రధానోత్సవం చేయడం జరిగింది .ఇట్టి ఉత్సావం పురస్కరించుకొని పాఠశాలలో ప్రత్యేక మధ్యాహ్నం భోజనం , స్వీట్స్, చాక్లెట్లు పంపిణీ చేయడం జరిగింది.

# ఈదుముడిస్థూపం సాక్షిగా వర్గీకరణ జరగాలి

### మార్చి1న మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం

### కదలరా కదం తొక్కి మాదిగ బిడ్డ వై దండోరా డప్పుల్లో దరువులై

### అమరవీరుల ఆశయాలను సాధించుటకై

### జిల్లావెంకటేష్ మాదిగ ఎం.ఎస్. ఎఫ్. జాతీయ సీనియర్ నాయకులు



**నాంపల్లి, అక్షిత న్యూస్:**

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం తమ ప్రాణాలను జాతికి అంకితం చేసి ఆత్మగౌరవ పోరాటంతో జాతి గతి మారుతుందని చాటిన జాతి బిడ్డలు మాదిగ అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ మాదిగ దండోరా ఉద్యమంలో అశువులు బాసిన మాదిగ అమరవీరుల సాక్షిగా ఎస్సీ వర్గీకరణ జరగాలని మనమందరం కోరుకుందాం,30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో ఎమ్మార్పీఎస్ ఎన్నో త్యాగాలు ఎన్నో అవమానాలు బాధలు భరిస్తూ గ్రామస్థాయి నుండి జాతీయ స్థాయి వరకు ఉద్యమం నడుస్తుందంటే అది ఈదుముడి సాక్షిగా మాదిగ అమరవీరుల త్యాగాల ఫలితమే అని చెప్పవచ్చు, మాదిగల ఆత్మగౌరవం కాపాడిన జాతి బిడ్డలుగా ఎస్సీ వర్గీకరణ జరగాలి వారి పాదాలకు అంకితం చేయాలి అప్పుడే సామాజిక న్యాయం అమరుల ఆత్మ శాంతిస్తుంది.మీ త్యాగాలు వృధా కావు కానీయము సాధిస్తాం సాధిస్తాం ఏ బి సి డి లు సాధిస్తాం రక్తానైనా చిందిస్తాం ఏ బి సి డి లు సాధిస్తాం ప్రాణాలైనా అర్పిస్తాం ఏ బి సి డి లు సాధిస్తాం మాదిగల ఐక్యత వర్ధిల్లాలిజై మాదిగ జై జై మాదిగఈ నినాదాలు ప్రతి మాదిగ పల్లెల్లో జాతిని జాగృతం చేసిన ఘనత ఉద్యమ త్యాగాల బిడ్డలది. అనస బద్ద జాతులలో ఆశాజ్యోతు లై దండోరా డప్పుల్లో దరువులై మాదిగ రాజ్యం కోసం బిడ్డలో మీ ఆశయ దీపాలను ఎత్తుకున్నాం బిడ్డలో ప్రజలారా ప్రజాస్వామిక వాదులారా ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి అండగా నిలిచిన అన్ని వర్గాల ప్రజలకు అదేవిధంగా ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో తమలక్ష్యమైన ఎస్సీ వర్గీకరణ కోసం సుదీర్ఘ పోరాటం చేస్తున్న ఉద్యమకారులందరికీ నమస్కారాలు

# రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ చిర్ర మల్లయ్య

### పరామర్శించిన నల్లమోతు భాస్కర్ రావు



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ నియోజకవర్గంలో వేములపల్లి గ్రామ మాజీ సర్పంచ్ చిర్ర మల్లయ్య యాదవ్ ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా బైక్ అదుపుతప్పి కాలుజారి కింద పడ్డారు. ఈ ఘటనలో ఆయన కుడి కాలు ఫ్రాక్చర్ అయింది. మిర్యాలగూడ పట్టణంలోని శ్రీసాయి ఆర్థో కేర్ సెంటర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న చిర్ర మల్లయ్య యాదవ్ ను మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు గురువారం పరామర్శించారు. ఆయనకు అందిస్తున్న వైద్య సేవల గురించి కన్సల్టెంట్ డాక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్య సేవలను అందించాలని కోరారు. చిర్ర మల్లయ్య యాదవ్ త్వరగా కోలుకోవాలని భాస్కర్ రావు ఆకాంక్షించారు. ఆయన వెంట టీఎస్ ఆగ్రోస్ మాజీ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, నల్లగొండ జిల్లా రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రైతు బంధు సమితి జిల్లా కమిటీ మాజీ మెంబర్ చౌగాని భిక్షం గౌడ్, బీఆర్ఎస్ పార్టీ వేములపల్లి మండల అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, జడమట్టయ్య యాదవ్, సందీప్, వైద్యులు ఉన్నారు.

# కార్గో సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**మరిపెడ అక్షిత ప్రతినిధి:-**

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణ సంస్థ (టీఎస్ఆర్టీసీ) అధ్వర్యంలో ఇంటింటికీ కార్గో సేవలు అందుబాటులోకి వచ్చాయని, వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ ఖమ్మం రీజియన్ ఏ ఎఏంటి పవన్ కుమార్ అన్నారు గురువారం మరిపెడ పట్టణ కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ లో కార్గో సేవలను ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్గో సేవలను ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలన్నారు తెలంగాణ రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాలకు కూడా కార్గో సేవలు ఉపయోగించుకోవచ్చని తెలిపారుమరిన్ని వివరాలకు ఆఫీస్ నెంబర్8121864692,7670938727, వేలాద్రి మార్కెటింగ్ ఎగ్జిక్యూట్ 9154298758 లో సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలోశ్రావణ్ కుమార్, వేలాద్రి, సాయిచంద్,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఆయుర్వేదిక్ మెడికల్ సెంటర్ ను ప్రారంభించిన జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి

**వనస్థలిపురం, అక్షిత ప్రతినిధి**

గురువారం బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని గౌతమి నగర్ లో నూతన శ్రీ ఆయుర్వేదిక్ మెడికల్ సెంటర్ను బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జి హెచ్ ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బొమ్మ రఘు రాంనేత, శాంతి నికేతన్ స్కూల్ ప్రిన్సిపల్ బాలఈశ్వర్ యజమాని చెన్నకేశవ గౌడ్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# సానుకూలంగా స్పందించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన మహేష్ యాదవ్,

**శేరిలింగంపల్లి : అక్షిత ప్రతినిధి..**

ప్రాపర్టీ టాక్స్ పై 90 శాతం వడ్డీని మాఫీ చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి , జిహెచ్ఎంసి కమిషనర్ కు హాఫీజ్ పేట్ డివిజన్ బిజెపి కాంటెస్ట్ కార్పొరేటర్ బోయిని అనుషా మహేష్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అనూష మహేష్ యాదవ్ మాట్లాడుతూ పది రోజుల క్రితం జిహెచ్ఎంసి కమిషనర్ మరియు జిహెచ్ఎంసిలో బిజెఎల్పి నేత శంకర్ యాదవ్ ను కలిసి ప్రాపర్టీ టాక్స్ పై వడ్డీ మాఫీ చేయాలని ప్రజలు కరోనా ప్రభావంతో మరియు ఆర్థిక మాన్యంతో ఆర్థికంగా చితికిపోయి ఉన్నారని వారికి వడ్డీ మాఫీ చేయాలని విజ్ఞప్తి చేస్తూ లిఖతపూర్వక ంగా వినతి పత్రం సమర్పించడం జరిగిందని తెలిపారు. దీనికి



సానుకూలంగా కమిషనర్ మరియు భారతీయ జనతా పార్టీ నాయకులు చేసిన విజ్ఞప్తికి సీఎం అంగీకరించి వడ్డీ మాఫీ చేసినందుకు అయన కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఆస్తిపన్ను వడ్డీపై 90శాతం రాయితీ

### రాయితీని సద్వినియోగం చేసుకొని పన్ను చెల్లించండి



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

ఆస్తిపన్ను వడ్డీపై 90శాతం రాయితిని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మిర్యాలగూడ మునిసిపల్ కమీషనర్ ఎండి. యూసుఫ్ కోరారు. గురువారం విలేఖరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్, మునిసిపాలిటీలలో ఆస్తిపన్ను చెల్లించేందుకు 90శాతం వడ్డీ రాయితీ ఇస్తూ ఈ నెల 27న జిఓ ఆర్టీ నెంబర్ 101ను మునిసిపల్ పరిపాలన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం. దానాకిశోర్ జారీ చేశారని ఆయన తెలిపారు. మిర్యాలగూడలో 2022-23 ఆర్ధిక సంవత్సరం వరకు సుమారు 16 కోట్ల రూపాయలు బకాయిలున్నారని అందులో 8.20 కోట్ల రూపాయలు వడ్డీ అని అయితే జారీ అయిన జిఓ వల్ల మునిసిపాలిటీకి రూ82లక్షలు మాత్రమే వస్తాయని, మిగిత రూ.7.4కోట్ల రూపాయల మేర పన్నుదారులకు లబ్ది చేకూరుతుందని ఆయన అన్నారు. ఆస్తి పన్ను వసూలు ప్రత్యేక కార్యక్రమాన్ని ముమ్మరం చేస్తున్నామని ఆయన అన్నారు. ప్రస్తుతం ఆరుగురు బిల్ కలెక్టర్లు ఆరు బిల్లింగ్ మిషన్లతో వసూలు చేస్తున్నారని, మరో బిల్లింగ్ మిషన్లు వస్తున్నాయని వార్డు ఆఫీసర్లతో వసూలు కార్యక్రమం వేగవంతం చేస్తామని ఆయన అన్నారు.ఆయన వెంట రెవిన్యూ ఆఫీసర్ డి. కళ్యాణి, అకౌంటెంట్ ఎం. కళ్యాణి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ రాకేష్ లున్నారు.

# మడికొండ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన సిపి



**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గురువారం మడికొండ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ రోజు సాయంత్రం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ ఆవరణను పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది వివరాలతో పాటు వారు నిర్వహిస్తున్న వివరాలను పోలీస్ కమిషనర్ అడిగి తెలుసుకోవడంతో పాటు, స్టేషన్ పరిధిలోని కేడీలు, డిసిలు, రౌడీ షీటర్ల కు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. ముఖ్యంగా పోలీస్ స్టేషన్ ప్రస్తుతం పెండింగ్ కేసులతో పాటు, నేరాలు,, శాంతి భద్రత నియంత్రణ కోసం ముందుస్తుగా తీసుకుంటున్న చర్యలపై పోలీస్ కమిషనర్ సంబంధిత స్టేషన్ సబ్ ఇన్స్ స్పెక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శాఖపరమైన సమస్యల గురించి సిబ్బందిని పోలీస్ బాస్ అడిగి తెలుసుకున్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

## సంపాదకీయం...


# ప్రమాదాలు !



రహదారులు రక్తసిక్తమవుతున్నాయి. రాష్ట్రంలో గత వారం రోజులుగా చోటుచేసుకున్న ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి. సోమవారం ఒక్కరోజే వేర్వేరు ప్రమాదాల్లో పదిమందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. 25 మందికిపైగా తీవ్ర గాయాల పాలయ్యారు. మరో ఘటనలో మిర్చి యార్డులో మిరప పంట అమ్మగా వచ్చిన రూ.10 లక్షల నగదుతో ఇంటికి బయల్దేరిన ముగ్గురు రైతులు ఆటో ప్రమాదంలో నగదుతోపాటు బుగ్గి కావడంతో ఆ కుటుంబాల వేదన వర్ణనాతీతం. సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత సైతం ఈ వారంలోనే కారు ప్రమాదానికి బలయ్యారు ఇలా ఎన్నో ప్రమాదాలు. ఏడెనిమిది సెకన్లలోనే వంద కిలోమీటర్లకుపైగా వేగాన్నందుకునే బైకులు, కారులు, ఇతర వాహనాలు ఒక వైపు రాష్ట్రంలో గుంతలు, ఎగుడుదిగుళ్లతో నరకానికి నకళ్లుగా మారిన రహదారులు మరోవైపు.. ఉన్నాయి. మితిమీరిన వేగానికి తోడు నిద్ర లేమి, విపరీతమైన పని ఒత్తిడి, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం.. ఇవన్నీ విలువైన ప్రాణాలను బలిగొంటున్నాయి. కొన్ని దేశాల్లో వాహనాల ఉత్పత్తి దశలోనే స్పీడ్ కంట్రోల్‌కు అవసరమైన చర్యలు చేపట్టి అద్భుత ఫలితాలు సాధిస్తుండగా, మనదేశంలో అందుకు భిన్నంగా పరిస్థితి ఉంది. కార్పొరేట్ల ఒత్తిడికి తలొగ్గి అభివృద్ధి చెందిన దేశాల రహదారులకు అనువైన మితిమీరిన వేగంతో వెళ్లే వాహనాలకు ఇక్కడ అనుమతిస్తున్నారు. వీటికి అనుమతించడంలో ఉన్న శ్రద్ధ, రహదారుల అభివృద్ధిపైనా, సరైన భద్రతా ప్రమాణాలను నెలకొల్పడంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు లేకపోవడంసామాన్యుల ఉసురుతీస్తోంది.

ప్రపంచవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలు ఏటా 13 లక్షల మంది ఉసురుతీస్తున్నాయి. మరో రెండు కోట్లకుపైగా క్షతగాత్రులవుతున్నారు. దేశవ్యాప్తంగా ప్రతి గంటకు 53 రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, 19 మంది ప్రాణాలు కోల్పోతున్నారని 2022 నాటి కేంద్రప్రభుత్వ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. వీరిలో 18 ఏళ్ల నుంచి 45 ఏళ్లలోపు వారే 69 శాతం. అంతకుముందుటేడాదితో పోలిస్తే ప్రపంచవ్యాప్తంగా ప్రమాదాలు 5 శాతం తగ్గితే, మనదేశంలో 11.9 శాతం ప్రమాదాలు, 9.45 శాతం మరణాలు, 15.3 శాతం క్షతగాత్రులు పెరగడం ఆందోళనకరం. క్షతగాత్రులకు వీలైనంత వేగంగా వైద్య చికిత్స అందేలా చూడటం అత్యంత ప్రధానమైనదే. తీవ్రగాయాల పాలైన కుటుంబ సభ్యుల వైద్యం కోసం చాలా కుటుంబాలు అప్పుల్లో కూరుకుపోతున్నాయి.మన రాష్ట్రంలో ద్విచక్ర వాహన ప్రమాదాలే అత్యధికంగా చోటుచేసుకుంటున్నాయి. గత ఏడాది మొత్తంగా 18,413 ప్రమాదాలు జరిగాయి. వీటిలో 7,977 మంది ప్రాణాలు కోల్పోగా, 20 వేల మంది గాయాల పాలయ్యారు. వీటిలో అత్యధికంగా 6,370 ద్విచక్ర వాహన ప్రమాదాలే. కార్లు, జీపుల వంటి వాహనాలు 4,462, ఆటోలు 1,869 ప్రమాదాలకు గురయ్యాయి. ఇక బస్సు ప్రమాదాలు భారీగానే జరిగాయి. గత కొంతకాలంగా గ్రామీణ రూట్లలో కొత్త బస్సులు కొనుగోలు చేయకుండా కాలం చెల్లిన వాటితోనే రోజులు గడపడం, నిర్వహణ లోపం కారణంగా ఆర్‌టిసిలో మంచి అనుభవం ఉన్న డ్రైవర్లు ఉన్నప్పటికీ బస్సులు ప్రమాదాల బారినపడుతున్నాయి.ఉపాధి మార్గాలు కుంచించుకుపోతున్నాయి. మోడీ సర్కారు ఏలుబడిలో%ా% గత మూడేళ్లలో ఉపాధి హామీ పనిదినాలు కోటి తగ్గిపోయాయి. ఈ పరిస్థితుల్లో పనులు వెతుక్కుంటూ దూర ప్రాంతాలకు వెళ్లే వారి సంఖ్య రోజురోజుకూ పెరిగిపోతోంది. పనికోసం నిత్యం ఆటోలు, లారీలు, వ్యాన్లు తదితర వాహనాల్లో వెళ్లే%ా% వీరు ప్రమాదాల బారినపడుతున్నారు. ప్రమాదాల నివారణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో కృషి చేయాలి. రోడ్ సెస్ వసూలు చేయడంపైనున్న శ్రద్ధలో కొంతయినా రోడ్ల నిర్వహణపై పెట్టాలి. వసూలైన సెస్ సొమ్ము కొత్త రోడ్ల నిర్మాణానికి, ఉన్నవాటి నిర్వహణకు మాత్రమే ఉపయోగించాలి. అలాగాకుండా ప్రభుత్వాలు 'తమ' ప్రాధాన్యతలను బట్టి మళ్లించకుండా కట్టుదిట్టమైన నిబంధనలుండాలి. రోడ్డు ప్రమాద మృతుల కుటుంబాలను, క్షతగాత్రులను ఆదుకునేందుకు సకల చర్యలు చేపట్టాలి.

## శ్రీలంక శీతల పానియాల కంపెనీతో రిలయన్స్ జట్టు






**న్యూఢిల్లీ :**

శ్రీలంకకు చెందిన ఎలిప్యాంట్ హౌస్ శీతలపానయాల కంపెనీతో రిలయన్స్ ఇండిస్టీస్ భాగస్వామ్యం కుదర్చుకున్నట్లు ప్రకటించింది. దీంతో మరిన్ని కూల్‌డ్రింక్స్‌ను తీసుకురావాలని నిర్దేశించుకున్నట్లు తెలిపింది. ఇప్పటికే కాంపా కోలా, సోస్యో తదితర బ్రాండ్లతో రిలయన్స్ శీతల పానియాలను విక్రయిస్తోంది. ఎలిప్యాంట్‌తో జట్టు కట్టడం ద్వారా రిలయన్స్ బేవరేజ్ ప్రొడక్ట్ పోర్ట్‌ఫోలియోను విస్తరించడమే కాకుండా.. కొత్త ఉత్పత్తులను భారతీయ వినియోగదారులకు అందించాలని నిర్దేశించుకున్నట్లు తెలిపింది. ఎలిఫ్యాంట్ హౌస్ తన పోర్టుపోలియోలో నెక్టో, క్రీమ్ సోడా, ఇజిబి, ఆరెంజ్ బార్లీ, లెమనేడ్ తదితర శీతల పానియాలను కలిగి ఉంది.

## జాగల్‌తో ఈజీమైట్రిప్ భాగస్వామ్యం

**న్యూఢిల్లీ :**

ఫిన్‌టెక్ సేవల సంస్థ జాగల్ ప్రీపెయిడ్ ఓసియన్ సర్వీసెస్‌తో ఈజీమైట్రిప్ భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు తెలిపింది. దీంతో తమ సంస్థకు ట్రావెల్, వ్యయాల నిర్వహణ పరిష్కారాలను జాగల్ అందించనుందని పేర్కొంది. ప్రయాణ సమయంలో వాస్తవ ఖర్చులను అంచనా వేయడానికి వీలుంటుందని పేర్కొంది. వ్యయాల పొదుపు, ప్రయాణికులకు మరింత మెరుగైన సేవలు అందించడానికి దోహదం చేయనుందని ఈజీమైట్రిప్ పేర్కొంది.




# రిలయన్స్, హెచ్‌డిఎఫ్‌సి షేర్ల డీల



## సెన్సెక్స్ 790 పాయింట్ల పతనం

## రూ.6 లక్షల కోట్ల సంపద ఆవిరి

**ముంబయి :**

దిగ్గజ కార్పొరేట్ కంపెనీలు రిలయన్స్ ఇండిస్టీస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, ఐసిఐసిఐ బ్యాంక్ సూచీల్లో అమ్మకాల ఒత్తిడి స్టాక్ మార్కెట్లను పడేశాయి. మరోవైపు అంతర్జాతీయ ప్రతికూల సంకేతాలు మరింత ఒత్తిడిని పెంచాయి. ఈ పరిణామాలతో బుధవారం తుదకు బిఎస్‌ఇ సెన్సెక్స్ 790 పాయింట్లు లేదా 1.08 శాతం పతనమై 72,304కు పడిపోయింది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజీ నిఫ్టీ 247 పాయింట్లు కోల్పోయి.. 21,951 వద్ద ముగిసింది. ఇంట్రాడేలో సెన్సెక్స్ ఏకంగా 72,222, నిఫ్టీ 21,916 కనిష్టాలను చవి చూశాయి.బిఎస్‌ఇలో లిస్టెడ్ కంపెనీల మొత్తం విలువ రూ.6 లక్షల కోట్ల మేర హరించుకుపోయింది. దీంతో ఆ మొత్తం ఇన్వెస్టర్ల సంపద ఆవిరయినట్లయ్యింది. బిఎస్‌ఇ మార్కెట్ విలువ రూ.386 లక్షల కోట్లకు తగ్గింది.బిఎస్‌ఇలో మిడ్ క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు 1.8 శాతం, 1.9 శాతం చొప్పున ప్రతికూలతను ఎదుర్కొన్నాయి. నిఫ్టీలో మీడియా, రియాల్టీ, లోహ, పిఎస్‌యు బ్యాంకింగ్ స్టాక్స్ 2 శాతం నుంచి 3.5 శాతం మేర క్షీణించాయి. ఇతర రంగాల సూచీలన్నీ 1.5 శాతం మేర పతనమయ్యాయి. సెన్సెక్స్‌లో హిందుస్థాన్ యూనిలీవర్, ఇన్ఫోసిస్, భారతీ ఎయిర్‌టెల్ మినహా మిగిలిన అన్ని షేర్లూ క్షీణతను చవి చూశాయి. ఆసియా, పసిఫిక్ మార్కెట్లు నష్టాల్లో ముగిశాయి. విదేశీ సంస్థాగత మదుపరులు అమ్మకాలకు మొగ్గు చూపారు.

# ఏడాదిలో 6% పెరిగిన సంపన్నులు

## వచ్చే ఐదేళ్లలో 50% పెరగొచ్చు

## నైట్‌ఫ్రాంక్ ఇండియా వెల్త్ రిపోర్ట్

**ముంబయి :**

భారత్‌లో పేదలు, మధ్య తరగతి వర్గాలు అధిక ధరలతో ఉన్న ఆదాయాలు కోల్పోతుంటే.. మరోవైపు ధనవంతులు మాత్రం మరింత సంపదను పోగేసుకుంటూ పెరిగిపోతున్నారు. ఇందుకు నైట్ ఫ్రాంక్ ఇండియా సంపద 2024 రిపోర్ట్ నిదర్శనం. దీని ప్రకారం.. గడిచిన 2023లో దేశంలో అత్యధిక ఆదాయం కలిగిన సంపన్నులు (యుహెచ్‌ఎన్‌డబ్ల్యుఐ) 6.1 శాతం పెరిగి 13,262 మందికి చేరారు. వచ్చే ఐదేళ్లలో 2028 నాటికి ఈ సంఖ్య 50.1 శాతం ఎగిసి 19,908కి చేరనుందని అంచనా. కాగా.. ఇదే సమయంలో ప్రపంచ వ్యాప్తంగా సంపన్నుల శాఖ 28.1 శాతం పెరిగి 8,02,891కి చేరొచ్చు. 2023లో 4.2 శాతం పెరిగి 6,01,300 నుంచి 6,26,619కు చేరింది. ప్రపంచ సగటుతో పోల్చితే భారత్‌లో అత్యధిక సంపన్నుల పెరుగుదల శాతం చాలా ఎక్కువగా నమోదవుతోంది.

**నైట్‌ఫ్రాంక్ రిపోర్ట్ ప్రకారం..**

ప్రస్తుత ఏడాది 2024లో 90 శాతం మంది భారత సంపన్నులు వారి ఆదాయాల్లో పెరుగుదలను ఆశిస్తున్నారు. వీరిలో 63 శాతం మంది వారి సంపదలో 10 శాతం కంటే ఎక్కువ పెరుగుదలను కోరుకుంటున్నారు. "ప్రపంచ ఆర్థిక వ్యవస్థలతో పోల్చితే భారత్‌లో సంపన్నుల పెరుగుదలకు ఎక్కువ అవకాశాలున్నాయి. దేశంలో రానున్న ఐదేళ్లలో సంపన్నుల సంఖ్యలో 50.1 శాతం పెరుగుదల ఉండొచ్చు. ప్రస్తుత ఏడాదిలో 90 శాతం భారత సంపన్నులు తమ సంపదలో పెరుగుదలను ఊహిస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా అనిశ్చితి ఉన్నప్పటికీ భారత్‌లో ద్రవ్యోల్బణ ప్రమాదాన్ని తగ్గించడం, వడ్డీ రేట్లలో తగ్గింపులు వృద్ధికి దోహదం చేయవచ్చు." అని నైట్ ఫ్రాంక్ ఇండియా సిఎండి శిశిర్ బైజల్ పేర్కొన్నారు.

**గడియారాలపైనే మోజు..**

భారత సంపన్నుల్లో 12 శాతం మంది ఈ ఏడాది కొత్త నివాసాన్ని కొనుగోలు చేయాలనే ప్రణాళికలో ఉన్నారు. 2023లోనూ అంతే శాతం మంది కొత్త ఇళ్లను కొనుగోలు చేశారు. దేశంలో 13వేల పైగా ఉన్న అత్యంత సంపన్నులు 2.57 గృహాలను కలిగి ఉన్నారని నైట్ ఫ్రాంక్ సర్వేలో తేలింది. లగ్జరీ ఉత్పత్తుల కొనుగోళ్లలో గడియారాలకు ఎక్కువ మంది ప్రాధాన్యత ఇచ్చారు. ఆ తర్వాత కళారూపాలు, అభరణాలు, క్లాసిక్ కార్ల కొనుగోలుకు ఎక్కువ ఆసక్తి చూపారు.

## సునీల్ మిట్టల్‌కు బ్రిటన్ నైట్‌హుడ్ అవార్డ్



**న్యూఢిల్లీ :**

భారతీ ఎంటర్‌ప్రైజెస్ అధినేత సునీల్ భారతీ మిట్టల్‌కు బ్రిటన్ ప్రభుత్వం అత్యున్నత పురస్కారం ప్రకటించింది. ఆ దేశ ప్రతిష్టాత్మక పురస్కారమైన నైట్‌హుడ్‌తో సత్కరించింది. కింగ్ ఛార్లెస్ 3 చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్న తొలి భారతీయుడుగా సునీల్ మిట్టల్ నిలిచారు. తనకు ఈ అవార్డు దక్కడం గౌరవంగా భావిస్తున్నానని మిట్టల్ పేర్కొన్నారు. రెండు దేశాల మధ్య ఆర్థిక, వాణిజ్య సంబంధాలను బలోపేతం చేసేందుకు కట్టుబడి ఉన్నానని తెలిపారు.

## మార్కెట్లోకి సామ్‌సంగ్ గెలాక్సీ బుక్4 సిరీస్

**గూర్‌గావ్ :**

ప్రముఖ ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల కంపెనీ సామ్‌సంగ్ మార్కెట్లోకి గెలాక్సీ బుక్4 ప్రో 360, బుక్4 ప్రో, బుక్4 360తో కూడిన పిసి లైనప్



సీరిస్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు ప్రకటించింది. భారత్‌లో వీటి అమ్మకాలను ప్రారంభించినట్లు పేర్కొంది. ఈ సీరిస్‌ను కొత్త ఇంటెలిజెంట్ ప్రాసెసర్, ఇంటరాక్టివ్ డిస్‌ప్లేతో తెచ్చినట్లు తెలిపింది. వీటి ధరల శ్రేణీని రూ.1,63,990 నుంచి రూ.1, 1,14,990గా నిర్ణయించినట్లు పేర్కొంది.

# సామాజిక సాధికారత ఇదేనా ?

షెడ్యూల్డ్ ప్రాంత స్థానిక ఆదివాసీ అభ్యర్ధులతోనే ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసేందుకు ఉద్దేశించిన జి.ఓ నెంబర్ 3 ను సుప్రీంకోర్టు గతంలో రద్దు చేసింది. షెడ్యూల్డు ప్రాంత ఇతర ఉద్యోగ పోస్టులను భర్తీజేసే ప్రక్రియకు కూడా తెరపడింది. రెగ్యులర్ పోస్టులలో పాటు కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ పోస్టుల భర్తీలోనూ రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు చేయకపోవడం వల్ల ఆదివాసీలకు తీవ్రమైన అన్యాయం జరుగుతుంది. జనరల్ డిఎస్సీతో పాటు 1998, 2008 డిఎస్సీ సందర్భంగా %ా% సుమారు 680 పోస్టులను పాడేరు ఏజెన్సీ ప్రాంతంలో మినిమం టైమ్‌స్కేల్ ప్రాతిపదికన స్థానికేతరులతో రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేయడం వల్ల ఆదివాసీలు ఉద్యోగం పొందుతామనే ఆశ, నమ్మకం కోల్పోతున్నారు.రాష్ట్ర ప్రభుత్వం 6100 టీచర్ పోస్టులు భర్తీకి డిఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసింది. ఇందులో గిరిజన సంక్షేమ శాఖకు సంబంధించిన ఆశ్రమ పాఠశాలల్లో స్కూల్ అసిస్టెంట్లు-226, ఎస్.జి.టి-280, పి.డి-13 మరియు గిరిజన గురుకులంలో పి.జి.టి-58, టి.జి.టి-446 పోస్టులను ఖాళీగా ఉన్నట్లు జనరల్ డిఎస్సీ నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. షెడ్యూల్డ్ ఏరియా, నాన్ షెడ్యూల్డ్ ఏరియాలోనూ గిరిజన సంక్షేమ శాఖ విస్తరించి వుండటం వల్ల 5వ షెడ్యూల్ ఏరియాలో 500 పోస్టులు, నాన్ షెడ్యూల్డ్ ఏరియాలో 300 పోస్టులను కేటాయించింది.

**జిల్లాల వారీగా ఖాళీలు-డిఎస్సీలో కేటాయింపు**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 5 జిల్లాల పరిధిలో 5వ షెడ్యూల్డ్ ఏరియా విస్తరించి వుంది. 5వ షెడ్యూల్డ్ ఏరియానే ఒక యూనిట్‌గా తీసుకొని ఉద్యోగ నియామకాలు, పదోన్నతులు భర్తీ చేస్తారు. ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన డిఎస్సీలో విశాఖ (పాడేరు) ఏజెన్సీ ప్రాంతంలో 175 పోస్టులకు గాను ఎస్టీలకు 7 పోస్టులు, తూర్పు గోదావరి (రంపచోడవరం, చింతూరు) ఏజెన్సీకి 205 పోస్టులకు గాను 10 పోస్టులు ఎస్టీలకు, శ్రీకాకుళం (సీతంపేట) ఏజెన్సీ ప్రాంతాల్లో 35 పోస్టులకు గాను 6 మాత్రమే ఎస్టీలకు, పశ్చిమ గోదావరి (కెఆర్‌పురం) ఐటిడిఏ పరిధిలో 70 పోస్టులకు గాను 8 పోస్టులు మాత్రమే ఆదివాసీలకు కేటాయించారు. ఏజెన్సీ ప్రాంతానికి 500 టీచర్ పోస్టులు భర్తీ చేస్తామంటూ చివరికి ఆదివాసీ నిరుద్యోగులకు కేవలం 38 పోస్టులు కేటాయించారు. షెడ్యూల్డ్ ప్రాంతాల్లో స్థానిక ఆదివాసీ నిరుద్యోగుల ముందే షెడ్యూల్డ్ ప్రాంత యేతరులకు ఉద్యోగ, ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయడాన్ని ఆదివాసీ సమాజం తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం తన వైఖరిని పున: పరిశీలన చేయాలి.

**గురుకులం నిబంధనలు తుంగలో తొక్కిన సర్కారు**

1998 జూన్ 3న ఉమ్మడి గురుకులం సొసైటీ నుండి విభజించి ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకులం విద్యాసంస్థను ఏర్పాటు చేశారు. నాటి నుండి నేటి వరకు సొసైటీ (బై లా) నిబంధనల ప్రకారం టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ నియామకం చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం జనరల్ డిఎస్సీలో గురుకులం పోస్టులను విలీనంచేసి గిరిజన గురుకులానికి ఉన్న స్వయం ప్రతిపత్తిని తుంగలోకి తొక్కింది. కనీసం సొసైటీ పాలక మండలిని లెక్కచేయకుండా ఏకపక్షంగా ప్రభుత్వం ఖాళీ పోస్టులను భర్తీ చేయడానికి నోటిఫికేషన్ జారీ చేయడం దారుణం. గిరిజన గురుకులంలో జోనల్ వ్యవస్థ ద్వారా ఉద్యోగాలు భర్తీ చేస్తారు. కానీ జనరల్ డిఎస్సీ మాత్రం జిల్లా యూనిట్‌గా నోటిఫికేషన్ భర్తీ చేయడం గురుకుల సొసైటీ నిబంధనలకు విరుద్ధం. గత 20 సంవత్సరాల నుండి విధులు నిర్వహిస్తున్నా వారిని రెగ్యులర్ చేయకుండా జనరల్ డిఎస్సీ ద్వారా స్కూల్ ఔట్‌సోర్సింగ్ ఉపాధ్యాయులైన ఆదివాసీలను గిరిజన గురుకులం విద్యా సంస్థ నుండి గెంటివేతకు రాష్ట్ర ప్రభుత్వం చేసిన కుట్ర ఇది. ప్రభుత్వం చర్య వల్ల ఇప్పటి వరకు ఉపాధి పొందుతున్న గిరిజన గురుకులంలో ఔట్‌సోర్సింగ్ ఉపాధ్యాయులు 504 మంది, గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో సిఆర్‌టి విధులు నిర్వహిస్తున్న 521 మంది ఉద్యోగం కోల్పోయి వారి స్థానంలో గిరిజనేతరులతో రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేయడం దారుణం.

**జి.ఓ 3 రద్దుతో ఇక్కట్లు**

షెడ్యూల్డ్ ప్రాంత స్థానిక ఆదివాసీ అభ్యర్ధులతోనే ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసేందుకు ఉద్దేశించిన జి.ఓ నెంబర్ 3 ను సుప్రీంకోర్టు గతంలో రద్దు చేసింది. షెడ్యూల్డు ప్రాంత ఇతర ఉద్యోగ పోస్టులను భర్తీజేసే ప్రక్రియకు కూడా తెరపడింది. రెగ్యులర్ పోస్టులలో పాటు కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ పోస్టుల భర్తీలోనూ రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు చేయకపోవడం వల్ల ఆదివాసీలకు తీవ్రమైన అన్యాయం జరుగుతుంది. జనరల్ డిఎస్సీతో పాటు 1998, 2008 డిఎస్సీ సందర్భంగా సుమారు 680 పోస్టులను పాడేరు ఏజెన్సీ ప్రాంతంలో మినిమం టైమ్‌స్కేల్ ప్రాతిపదికన స్థానికేతరులతో రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేయడం వల్ల ఆదివాసీలు ఉద్యోగం పొందుతామనే ఆశ, నమ్మకం కోల్పోతున్నారు.

**ఐదవ షెడ్యూల్ నిబంధనలు అతిక్రమణ**

భారత రాజ్యాంగం పార్ట్-10 మరియు 5వ షెడ్యూల్డ్ ఆదివాసీలకు ప్రత్యేక హోదాను భారత పార్లమెంట్ గుర్తించింది. ముఖ్యంగా ఆదివాసీ సంస్కృతి, భాష, ఆర్థిక, సామాజిక రక్షణతో పాటు ఆదివాసులకు భద్రత, రక్షణ, పరిపాలన బాధ్యత గూర్చి స్పష్టంగా పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసే ఏ ఉత్తర్వులైనా 5వ షెడ్యూల్ క్లాజ్ (1) (2) ప్రకారం గవర్నర్, టి.ఏ.సి అనుమతి తప్పకుండా తీసుకోవాలి. కానీ జనరల్ డిఎస్సీ నోటిఫికేషన్ జారీపై ఇటువంటి ప్రక్రియను ధిక్కరించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం. ఆదివాసులకు ప్రత్యేక భాష, సంస్కృతి ఉంది. గిరిజన భాష రాని ఉపాధ్యాయులను ఏజెన్సీలో నియమించడమంటే ఆర్టికల్ 29, 32ను ఉల్లంఘించడమే.

**నూతన రెగ్యులేషన్ ముసాయిదాను ఆమోదించాలి**

సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ పున: సమీక్ష చేయాలని కోరుతూ 2020 లోనే ఆంధ్ర, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో పాటు ఆదివాసీ గిరిజన సంఘం మొదలగు సంఘాలు, వ్యక్తులు మొత్తం 17 రివ్యూ పిటిషన్లు సుప్రీంకోర్టులో దాఖలు చేశారు. కానీ ఇప్పటి వరకు ఆదివాసీలకు అనుకూల ఉత్తర్వులు కోర్టు నుంచి వెలువడ లేదు. మరోపక్క ఏజెన్సీ ప్రాంత ఆదివాసీలకు జీఓ నెంబర్ నెంబర్ 3లో గల మౌలిక హక్కులు ఉద్యోగ రిజర్వేషన్ కొనసాగించే విధంగా 5వ షెడ్యూల్డ్ క్లాజ్ (2) ప్రకారం రూపొందించిన నూతన రెగ్యులేషన్ ముసాయిదాను రాష్ట్ర ప్రభుత్వ గిరిజన సలహా మండలి (టిఏసి) 2021 లోనే ఆమోదించింది. అలాగే 371(డి) కింద రాష్ట్రపతి ఉత్తర్వుల కోసం మరో సవరణ ముసాయిదా రూపొందించింది. కానీ టి.ఏ.సి ఆమోదాన్ని కూడా జగన్ ప్రభుత్వం కనీసం గౌరవించలేదు. మరోపక్క జనరల్ డిఎస్సీ నోటిఫికేషన్‌తో ఆదివాసీ నిరుద్యోగులకు తీవ్రమైన అభద్రతా భావం, ఆందోళన కలిగిస్తోంది.జి.ఓ నెంబర్ 3 రద్దు చేసిన తర్వాత అనేకమార్లు రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాలు నిర్వహించింది. కానీ ఏనాడూ ఆదివాసులకు 100 శాతం ఉద్యోగ రిజర్వేషన్‌కు చట్టబద్ధత గురించి ప్రస్తావన లేదు. పునరుద్ధరణకు కనీసం ఎటువంటి చర్యలకూ ఉపక్రమించకుండా ఆదివాసీ యువతకు తీవ్రమైన ద్రోహానికి తలపెట్టింది. ఆదివాసీ పక్షపాతి ప్రభుత్వమంటూ ఆర్భాట ప్రచారమే తప్ప వాస్తవంలో అలాంటిదేమీ లేదు.

**ఆదివాసీలకు అన్యాయం**

1/70 చట్టం ప్రకారం ఏజెన్సీలో స్థిర నివాసానికి అర్హతలేని వారికి ఉద్యోగం ఇస్తే ఆదివాసీ భూముల దురాక్రమణ మరింత ఎక్కువ అవుతుంది. 2 శాతం మాత్రమే ఉన్న గిరిజనేతరులకు 95 శాతం పోస్టులు భర్తీ చేయడం, 98 శాతం మంది వున్న ఆదివాసులకు కేవలం 5 శాతం పోస్టులు మాత్రమే కేటాయించడమేనా సామాజిక సాధికారత?రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జనరల్ డిఎస్సీ నోటిఫికేషన్‌ను పున:పరిశీలించి ఏజెన్సీ ప్రాంత ఆదివాసీ నిరుద్యోగులకు భద్రత, భరోసా కల్పించి ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి తగిన చర్యలు తీసుకోవాలి. షెడ్యూల్డ్ ప్రాంతాల్లో స్థానిక ఆదివాసీ అభ్యర్థులకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పన, నియామకాలపై తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలి. తక్షణమే జనరల్ డిఎస్సీ నోటిఫికేషన్‌లో పేర్కొన్న ఖాళీలలో 5వ షెడ్యూల్డ్ ఏరియా నిరుద్యోగులకు ఉపాధ్యాయ పోస్టులు భర్తీకి (ప్రత్యేక ఆదివాసీ డిఎస్సీ) ఆర్డినెన్స్ జారీచేయాలి. సుప్రీంకోర్టులో విచారణ దశలో పెండింగ్ వున్న రివ్యూ పిటిషన్లపై కేంద్ర ప్రభుత్వం ప్రధాన బాధ్యత స్వీకరించి న్యాయం చేయాలి. లేదా కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని నూరు శాతం రిజర్వేషన్‌కు చట్టబద్దత కల్పించడానికి రాష్ట్రపతి ప్రత్యేక ఉత్తర్వులను జారీచేయాలి. ఆదివాసీల నూరు శాతం రిజర్వేషన్ చట్టబద్దతను న్యాయ సమీక్షకు అతీతంగా షెడ్యూల్ 9లో చేర్చాలి. షెడ్యూల్డు ప్రాంతాల్లో నూరు శాతం స్థానిక ఆదివాసీ అభ్యర్థులకే ప్రభుత్వ ఉద్యోగ, అవకాశాల కల్పనపై జాతీయ, ప్రాంతీయ పార్టీలు తమ వైఖరిని వెల్లడించాలి.



# కె.జి బేసిన్‌లో మనది న్యాయమైన హక్కు

కృష్ణ-గోదావరి బేసిన్ మన రాష్ట్రంలోని తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాలలో వ్యాపించి ఉన్నది. ఒ.యన్.జి.సి ఆస్తులన్నింట్లోకి అత్యంత ఎక్కువ ఉత్పాదకత కలిగిన వాటిలో కె.జి. బేసిన్ ముఖ్యమైనది. ఇంతటి సంపద్వంతమైన కె.జి. బేసిన్ నిల్వలు ముంగిట్లో వున్నా ఆంధ్ర ప్రజలకు అందుబాటులో లేకపోవడమే విషాదం.కాకినాడకు 30 కిలోమీటర్ల దూరాన సముద్ర గర్భం నుండి 2024, జనవరి 7న ముడిచమురు ఉత్పత్తి ప్రారంభమవటమే తాజా పరిణామం. కృష్ణ-గోదావరి బేసిన్‌లో సహజ వాయువుతో పాటుగా చమురు ఉత్పత్తి విలువ కొన్ని లక్షల కోట్లకు మించి ఉంటుందని అంచనా. 21వ శతాబ్దంలో సంపన్న శక్తివంతమైన దేశమంటే చమురు, సహజ వాయువు నిక్షేపాలు పుష్కలంగా ఉన్నాయని అర్థం. ఆంధ్ర తీరంలో వున్న చమురు నిక్షేపాలు దేశ ఆర్థిక వ్యవస్థ స్వరూపాన్నే మార్చబోతున్నాయి. దీనివలన ఆంధ్ర ప్రాంత ప్రజలు సర్వతోముఖాభివృద్ధిని సాధించవచ్చు. కానీ బడా కార్పొరేట్ కంపెనీల ఆధిపత్యానికి కేంద్ర పాలకులు లొంగిపోవటం వలన ఆంధ్రప్రజలు సంపదలకు దూరమయ్యారు. కేంద ప్రభుత్వ వివక్ష వలన ఆంధ్ర రాష్ట్రం మరింత నష్టపోతున్నది.

## లీటర్ పెట్రోల్ పది రూపాయలకే ఇవ్వొచ్చు!

కేవలం విద్యుత్ ఉత్పాదనలోనేకాక ఎరువుల తయారీలో కూడా సహజ వాయువు ఎంతగానో ఉపయోగపడుతుంది. దాంతోపాటు చౌకగా లభించే గ్యాస్ ఆధారిత విద్యుత్తును అందించటం ద్వారా సిమెంట్, సెరామిక్, రసాయనిక, అల్యూమినియం, స్టీల్ ప్లాంట్, ఫ్యాబ్రికేషన్ పరిశ్రమలలో ఖరీదైన విద్యుత్ మీద ఆధారపడటం తగ్గుతుంది. విశాఖ ఉక్కు కర్మాగారానికి గ్యాస్ సరఫరా చేస్తే సంవత్సరానికి రూ.1200 కోట్లకు మించి ఖర్చు తగ్గుతుందని 2010లోనే అంచనా వేశారు. కె.జి.బేసిన్ గ్యాస్ న్యాయమైన ధరకు చాలినంత లభిస్తే కాకినాడ నుండి విశాఖపట్నం వరకు కాలుష్య రహిత రసాయనిక పరిశ్రమల కారిడార్‌ను నెలకొల్పవచ్చు. కె.జి బేసిన్‌లో రోజుకి కొన్ని మిలియన్ మెట్రిక్ స్టాండర్డ్ క్యూబిక్ మీటర్ల గ్యాస్ నిక్షేపాలు కనుగొన్నారు. కేవలం ఒక్క ఎం.ఎం.ఎస్.సి.ఎం.డి యూనిట్ గ్యాస్, సుమారు రూ.1000 కోట్ల విలువైన పారిశ్రామిక పెట్టుబడిని ఆకర్షించగలదని నిపుణుల అంచనా. అంటే కె.జి బేసిన్ గ్యాస్‌లో సగాన్ని ఉపయోగించుకున్నా మనం లక్ష కోట్ల విలువైన పారిశ్రామిక పెట్టుబడులను ఆకర్షించవచ్చు. లక్షలాది మందికి ఉపాధి అవకాశాలను కలిగించవచ్చు. రవాణా రంగంలో బస్సులకు, లారీలకు, కార్లకు, ఆటోలకు సిఎన్‌జి గ్యాస్ వాడకం వల్ల ఖర్చు తగ్గటమే కాకుండా కాలుష్యం నుండి పర్యావరణాన్ని కూడా రక్షించుకోవచ్చు. గృహ అవసరాలకు గ్యాస్ పైపుల ద్వారా అతి చౌకగా వంటగ్యాస్ అందించవచ్చు. దీని మూలంగా గ్యాస్ సిలిండర్లపై ప్రభుత్వ సబ్సిడీ భారం తగ్గుతుంది. ప్రస్తుతం వెయ్యి రూపాయలకు పైగా ఖరీదవుతున్న వంట గ్యాస్ సిలిండర్‌కు సమానమైన గ్యాస్‌ను పైపులైన్ ద్వారా వంద రూపాయలకే ఇవ్వవచ్చు. అలానే లీటర్ పెట్రోలును పది రూపాయలకే వాహనదారులకు అందించవచ్చు.

## నూతన పాలసీతో కార్పొరేట్ సంస్థల ఆధిపత్యం

సహజ వనరులన్నీ 1990 వరకు ప్రభుత్వ అధీనంలో వుండేవి. ప్రభుత్వ రంగ సంస్థలైన 'ఆయిల్ అండ్ నేచురల్ గ్యా స్ కార్పోరేషన్' (ఒఎన్‌జిసి), 'ఆయిల్ ఇండియా కార్పోరేషన్' (ఐఒఎల్) సహజ వాయువును, చమురును అన్వేషించి, వెలికితీసి ఉత్పత్తి చేసేవి. మరో ప్రభుత్వరంగ సంస్థ గ్యాస్ అధారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (జిఎఐఎల్) పైపుల ద్వారా రవాణా చేసి అమ్మకాలు సాగించేది. విదేశీ సంస్థల భాగస్వామ్యం కొంత వున్నా ఈ సంస్థలన్నీ ప్రభుత్వ నియంత్రణలో ఉండేవి. ఆ తర్వాత క్రమంలో ప్రభుత్వంతో పనులు చేయించుకోవటంలో మెలకువలు తెలిసిన రిలయన్స్ లాంటి బడా కార్పొరేట్ సంస్థలు రంగప్రవేశం చేశాయి. ఇవి ప్రభుత్వ సంస్థలను రద్దు చేయకుండానే వాటి పునాదిని ఉపయోగించుకుని విపరీతమైన లాభాలను గడించాయి.

## అంగట్లో అన్నీ వున్నా

సహజ వాయువు, చమురు నిక్షేపాలు మన ముంగిట్లో అంటే కె.జి.బేసిన్‌లో పుష్కలంగా ఉన్నా ఆ వనరులను ఉపయోగించుకోలేని దుస్థితిలో మనం ఉన్నాం. దీనికి ప్రధాన కారణం కె.జి.బేసిన్ గ్యాస్ సంపద రాష్ట్ర సరిహద్దులు దాటి తరలిపోవడం. సహజ న్యాయ సూత్రాల ప్రకారం కె.జి.బేసిన్‌లో లభ్యమయ్యే సహజ వాయువు మన రాష్ట్ర అవసరాలు తీరిన తర్వాతనే మన సరిహద్దులు దాటిపోవాలి. సహజ వనరుల యాజమాన్యం, నియంత్రణ ఆ ప్రాంత ప్రజలందరి ప్రయోజనాలను న్యాయమైన రీతిలో కాపాడేటట్లుగా రాజ్య వ్యవస్థ వ్యవహరించాలని భారత రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలు చెప్తున్నాయి.సహజ న్యాయానికి, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా బేసిన్‌లో లభ్యమవుతున్న సహజ వాయువు మన సరిహద్దులు దాటి 1500 కిలోమీటర్ల దూరంలో ఉన్న గుజరాత్, మహారాష్ట్రలకు తరలిపోతున్నది. 45.50 శాతం గ్యాస్‌ను గుజరాత్‌కు తరలిస్తున్నారు. 24 శాతం మహారాష్ట్రలోని పరిశ్రమలకు ఇచ్చేస్తున్నారు. మిగిలిన దాన్ని ఉత్తరప్రదేశ్‌కు తరలిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవసరాలకు 1.2 శాతాన్ని మాత్రమే కేటాయిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ కార్పోరేట్ అనుకూల విధానాలు, రాష్ట్ర ప్రభుత్వాల నిష్క్రియాపరత్వం, పటిష్టమైన ప్రజా పోరాటాలు సాగని ఫలితంగా మన సహజ సంపద తరలిపోతున్నది.

## ప్రహసనంగా మారిన ధరల నిర్ణయం!


కె.జి.బేసిన్‌లో సహజవాయువు ధరను నిర్ణయించటం ఒక ప్రహసనంగా మారింది. రిలయన్స్ కంపెనీ ప్రవేశించే వరకూ గెయిల్ సంస్థ ల్యాంకో పరిశ్రమకు యూనిట్ ఒకటికి 1.97 డాలర్లకు సరఫరా చేస్తున్నది. నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్‌కు కె.జి.బేసిన్ నుండి ఒక యూనిట్ గ్యాస్‌ను 2.97 డాలర్లకు సరఫరా చేస్తానని రిలయన్స్ కంపెనీ అగ్రిమెంట్ కుదుర్చుకున్నది. తదనంతరం ప్లేట్ ఫిరాయించి 4.3 డాలర్లకైతేనే గ్యాస్ ఇస్తామన్నది. ఇంత ఎక్కువ ధరలు నిర్ణయించటానికి శాస్త్రీయ ఆధారాలు లేవని, ఆ ధరకు గ్యాస్ కొనుగోలు చేస్తే ఎరువులు, విద్యుత్ ఉత్పత్తి, తదితర పరిశ్రమలకు భారం అధికమవుతుందన్న నాటి కేంద్ర పెట్రోలియం శాఖామంత్రి జైపాల్ రెడ్డిని ఆ శాఖ నుండి తప్పించేశారు. ధర పెంచటం అన్యాయమన్న కేంద్ర కార్యదర్శుల కమిటీ నిర్ణయాన్ని ఆమోదించలేదు. రంగరాజన్ అధ్యక్షతనగల ప్రధాన ఆర్థిక సలహా మండలి నిర్ణయాన్ని ఒప్పుకోలేదు. ప్రణబ్ ముఖర్జీ అధ్యక్షతన కేంద్ర ప్రభుత్వం ఒక మంత్రుల కమిటీని నియమించింది. ఆ కమిటీ ఏదో ఘనకార్యం చేసినట్లుగా నటించి రిలయన్స్ కోరిన 4.33 డాలర్ల ధరను 4.2 డాలర్లకు తగ్గించింది. కొండను తవ్వి ఎలుకను పట్టటం అంటే ఇదే!

## నాటి రాష్ట్ర ప్రభుత్వ ఆందోళన

ఆలస్యంగానైనా మేల్కొన్న నాటి ఆంధ రాష్ట్ర ప్రభుత్వం కె.జి.బేసిన్ లోని సహజ సంపదలో మన రాష్ట్రానికి న్యాయ సమ్మతమైన వాటా లభించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరితే రిలయన్స్ కంపెనీతో మాట్లాడుకోమంది. ఉన్న నిల్వలు మాకే సరిపోవు కాబట్టికొత్తగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఒక్క యూనిట్ సహజ వాయువును కూడా సరఫరా చేయలేనని తేల్చి చెప్పింది. ఫలితంగా మన రాష్ట్రంలో అప్పటికే ప్రైవేట్ రంగంలో నెలకొల్పిన గ్యాస్ ఆధారిత విద్యుత్ ఉత్పాదన కేంద్రాలకు గ్యాస్ సరఫరా అసాధ్యమైంది. ఈ పరిస్థితులలో నాటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర రెడ్డి కేంద్రానికి కొన్ని సూచనలు చేస్తూ 29 లేఖలు రాశారు. న్యాయబద్ధమైన సూచనలలో ఏ ఒక్కదానిని కూడా కేంద్ర ప్రభుత్వ మంత్రుల కమిటీ పరిగణనలోకి తీసుకొననలేదు. ఈ విధానం హక్కులను నిరాకరించటమే గాక అణిచివేయటం కాదా!పన్నెండవ ఆర్థిక సంఘం కూడా ఏ ప్రాంతంలో దొరికే సహజ వనరులపైన ఆ ప్రాంతానికి వినియోగ ప్రాధాన్యత ఇవ్వాలని సూచించింది. పార్లమెంటు స్టాండింగ్ కమిటీ 2013 అక్టోబర్ రిపోర్టులో, సహజ వనరులు ఉత్పత్తి అవుతున్న రాష్ట్రానికి కనీసం 50 శాతం గ్యాస్‌తో పాటు రాయల్టీని కూడా ఇవ్వాలని సిఫారసు చేసింది. సముద్ర అంతర్భాగం నుండి గ్యాస్ తీసినా, భూమి నుండి తీసినా రాష్ట్రానికి వాటా వుండాల్సిందేనని పార్లమెంటు కమిటీ తేల్చిచెప్పింది. మన రాష్ట్రంలో లభ్యమయ్యే సహజ వనరులలో కొంత భాగాన్ని మాత్రమే మన రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి కోసం డిమాండ్ చేస్తున్న అత్యంత హేతుబద్ధమైన, న్యాయమైన ఈ డిమాండ్ ను కూడా కేంద్ర ప్రభుత్వం నిరాకరించటం అంటే ఫెడరలిజాన్ని నిరాకరించటమే, కార్పోరేట్ కంపెనీలకు ప్రత్యక్షంగా వత్తాసు పలకటమే!

## కష్టాలు మాకు-సంపద మీకా?

భూమి లోపల కొన్ని లక్షల సంవత్సరాల పరిణామాల ఫలితంగా సహజ వాయువు, చమురు ఏర్పడుతుంది. ప్రజలు సముద్రపు ఆటుపోట్లను, అల్ప పీడనాలను, వాయు గుండాలను, ఉప్పెనలను, సునామీలు, పంట పొలాలలో గ్యాస్ బ్లోఅవుట్లు లాంటి కష్టాలను ఎదుర్కొంటూ జీవిస్తున్నారు. మన గ్రామాల నుండి మన పొలాల నుండి గ్యాస్‌ను పైపుల ద్వారా గుజరాత్‌కు తీసుకెళ్తూ మనకు ఒక్క కేజీ గ్యాస్ కూడా ఇవ్వరట. మన రాష్ట్రంలో లభించే సహజ వనరులను దోచుకుని రిలయన్స్ వంటి బడా కార్పోరేట్ సంస్థలు ఇబ్బడి ముబ్బడిగా తమ వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించుకోవటాన్ని, మన ప్రజల ప్రయోజనాల దృష్ట్యా మనం వ్యతిరేకించాలి. లేనిపక్షంలో మనం భవిష్యత్ తరాల ముందు దోషులుగా నిలబడవలసి వస్తుంది. నిజానికి ఇది ప్రభుత్వ, ప్రజా ప్రతినిధుల బాధ్యత. అయితే ఇప్పటివరకు మన ప్రజా ప్రతినిధులు స్పందించాల్సిన రీతిలో స్పందించని ఫలితంగా ప్రజాఉద్యమాన్ని రాజకీయ పార్టీలకు అతీతంగా రాజీలేని సమైక్య ఉద్యమాన్ని నిర్వహించవలసిన అవసరం నేడు ఏర్పడింది. కె.జి.బేసిన్లో లభించే సహజ వనరులపై మన ప్రాథమిక హక్కును సాధించుకోవటానికి పోరాట దీక్షతో కలసికట్టుగా ముందడుగు వేద్దాం!



# ఎంపీ కాలేని రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అవుతారా

## బిజెపి మాజీ ఎమ్మెల్సీ రాంచందరరావు ఎద్దేవా






మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి : పార్లమెంట్ సభ్యుడిగా గెలవలేని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవడం కల్ల అని బిజెపి మాజీ ఎమ్మెల్సీ రాంచందర్ రావు ఎద్దేవా చేశారు. గురువారం బిజెపి విజయసంకల్ప యాత్ర మిర్యాలగూడ మండలం తుంగపాడు గ్రామంలో, అనంతరం మిర్యాలగూడ పట్టణం రాజీవ్ చౌక్ వద్ద జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికలలో రాహుల్ గాంధి ప్రధాన మంత్రి అవుతారని కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేసుకుంటున్నారని ఆయన ఎంపీగా గెలవడం కష్టమని వ్యంగ్యంగా విమర్శించారు. రానున్న ఎన్నికల్లో మోడీనే మూడో సారి ప్రధాని అవుతారని ఆయన అన్నారు. రాష్ట్రంలో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నేడు రాహుల్ ప్రధాని అవుతే ఇస్తామనడం అంటే గ్యారంటీలు ఇవ్వరన్నట్టే అర్ధమవుతుందన్నారు. బిజెపి జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్, బిఆర్ఎస్ లకు ఓటేస్తే చెత్త బుట్టలో వేసినట్టేనని అన్నారు. మోడీకి ఓటు వేస్తె మళ్లీ సంక్షేమ పథకాలు మళ్లీ ఇస్తామని ఆయన అన్నారు. సభలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాతినేని శ్రీనివాస్, నూకల నర్సింహారెడ్డి, జీ. జితేందర్ కుమార్, కె. శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి సాంబయ్య, దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఎడ్ల రమేష్, మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కొడిటి సరిత, జిల్లా ఉపాధ్యక్షులు బంటు సైదులు, రేపాల పురుషోత్తంరెడ్డి, పట్టణ అధ్యక్షుడు దొండపాటి వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చిలుకూరు శ్యామ్, బంటు గిరి, కౌన్సిలర్ రామాదేవి, మైనారిటీ పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికతతో మానసిక ఉల్లాసం

## రామాలయ నిర్మాణానికి శంకుస్థాపన

## పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు







మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గ్రామంలో నూతన అయోధ్య రామాలయ దేవాలయ నిర్మాణానికి భూమి పూజను ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్వహించారు. శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్యఅతిధి మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు దేవాలయ నిర్మాణ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, రైతుబంధు జిల్లా మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాసరెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మట్టపల్లి సైదయ్య యాదవ్, స్థానిక మాజీ సర్పంచ్ బారెడ్డి అశోక్ రెడ్డి, రైతుబంధు మాజీ మండల అధ్యక్షుడు గడగోజు ఏడుకొండలు, మాజీ ఎంపీటీసీ బారెడ్డి నాగమణి అశోక్ రెడ్డి, మాలావత్ రవీందర్ నాయక్, ఆకుమర్తి వెంకటేశ్వర్లు, మండలోజు సైదాచారి, శేఖర్, వీరయ్య పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే పల్లా...

జనగామ, అక్షత ప్రతినిధి:

హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో జరిగిన తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ గౌరవ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ గారి కుమార్తె త్రిష- మణికంఠ వివాహ వేడుకలో గురువారం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు..ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించారు.



# ఇద్దరు అంతర్రాష్ట్ర దొంగల అరెస్టు

## రూ.2.77లక్షల చోరీ సొత్తు, కారు స్వాదీనం

## మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ రాజు



మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

నిలిపి ఉన్న వాహనాలే లక్ష్యంగా అద్దాలు పగలగొట్టి నగదును దొంగలిస్తున్న ఇద్దరు అంతరాష్ట్ర దోపిడీ దొంగలను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు గురువారం మిర్యాలగూడ డిఎస్పి కే.రాజశేఖర్రాజు తెలిపారు. జిల్లా కేంద్రం లోని పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నిందితుల వివరాలను మీడియాకు వెల్లడించారు. ఆయన కథనం మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నెల్లూరు జిల్లా బోగోల్ మండలం కప్రాలతిప్ప గ్రామానికి చెందిన కేబుల్ టీవీ ఆపరేటర్ గా పనిచేస్తున్న పిట్ల మహేష్, సుతారి పని చేసే ఆవుల రాకేష్ లు స్నేహితులు, ఈజీగా డబ్బులు సంపాదించేందుకు దొంగతనాలను అలవాటు చేసుకున్నారన్నారు. జనవరి 30న పెద్దవూర మండలం చిన్న గూడెం గ్రామానికి చెందిన రావుల శంకర్ అనే వ్యక్తి తన టాటా ఏస్ వాహనంలో కొన్ని గొర్రెపిల్లలను తీసుకువచ్చి మిర్యాలగూడ మండలం అవంతిపురం సంతలో విక్రయించగా వచ్చిన నగదు 97 వేల రూపాయలను వాహనం క్యాబిన్లో ఉంచి తిరుగు ప్రయాణంలో మిర్యాలగూడ పట్టణంలోని ఎఫ్సిఐ వద్ద వాహనం నిలిపి సమీపంలోని హొటల్లో భోజనం చేసి వచ్చేసరికి గుర్తుతెలియని దుండగులు డోర్ అద్దాలు పగలగొట్టి నగదును అపహరించుకుపోయారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేపట్టిన రూరల్ పోలీసులు సీసీ పుటేజ్ ఆధారంగా దర్యాప్తు ప్రారంభించారు. గురువారం రూరల్ పోలీసులు బాదలాపురం గ్రామం వద్ద కోదాడ- జడ్చర్ల హైవేపై వాహనాలు తనిఖీ చేస్తుండగా ఎర్టిగా కారులో ఇరువురు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించడంతో వాహనంలో అద్దాలను పగలగొట్టేందుకు వాడే సామాగ్రి, నగదు కనిపించడంతో వాటిపై ప్రశ్నించగా పొంతన లేని సమాధానాలు చెప్పారని, వారిని స్టేషన్ కు తరలించి తమదైన రీతిలో విచారించగా కారు అద్దాలు పగలగొట్టి నగదును అపహరించుకు పోయింది తామేనంటూ, దానితోపాటు గతంలో మిర్యాలగూడ ఒన్, టూటౌన్ పరిధిలో కూడా రెండు చోట్ల నగదు అపహరించకపోయినట్లు ఒప్పుకున్నారని డిఎస్పీ తెలిపారు. నిందితుల నుండి రూ.2.77లక్షల నగదు, కారు, రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి జూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా జ్యూడిషియల్ కస్టడీకి తరలించినట్లు తెలిపారు. నిందితులను అదుపులోకి తీసుకొని కేసు త్వరితగతిన ఛేదించిన రూరల్ సీఐ వీరబాబు, ఎస్ఐ జి.సతీష్ వర్మ, హెడ్ కానిస్టేబుల్ వివి. గిరి, కానిస్టేబుళ్ళు ఏ.ప్రభాకర్ రెడ్డి, కె.సైదులు, శ్రీనివాస్ లను డిఎస్పి రాజశేఖర్ రాజు అభినందించారు.

# స్వయం సహాయక సంఘ సభ్యులకు శిక్షణ



అక్షిత న్యూస్ రాయపర్తి

మండలంలోని స్వయం సహాయక సంఘాలలో సభ్యులుగా ఉన్న ప్రతి పేద మరియు మధ్యతరగతి మహిళలను గుర్తించి వారినికేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో సంపన్నులుగా చేయుటకు వారి నైపుణ్యాలకు అనుగుణంగా వివిధ రకాల వ్యాపారాలు చేసుకొనుటకు బ్యాంక్ ల ద్వార, స్త్రీనిది ద్వార , మండల సమాఖ్య సామాజిక పెట్టుబడి నిధి ద్వార లేదా వారి సొంత నిధుల ద్వార కావాల్సిన పెట్టుబడి ఋణాలను స్వయం సహాయక సంఘ సభ్యులకు సకాలంలో అందించుట మరియు సభ్యులు ఎంపిక చేసుకునే వ్యాపారంలో వారికి కావాల్సిన సలహాలు సూచనలు ఇవ్వడం వారి నైపుణ్య అభివృద్ధి కోసం వారికి కావాల్సిన శిక్షణలు ఇప్పించడమే కాకుండా మార్కెటింగ్ సౌకర్యం కల్పించుటకు కావాల్సిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ జిల్లా కార్యాలయం ద్వార మండల కేంద్రానికి ట్రైనర్లుగా విచ్చేసిన వోసుకుల ప్రేమ్ రాజు (అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ బ్యాంక్ లింకేజి ) గ్రామైఖ్య స0ఘాల సహాయకులకు (విఓఏ లకు) వివరించడమైనది.లక్ పత్ ది ది అనే పథకం భారతదేశంలో పార్లమెంట్ లో చర్చించి ఆమోదం పొంది భారత రాష్ట్రపతి చేతుల మీదుగా 2023 డిసెంబర్ 23న రాజస్థాన్ రాష్ట్రంలో ప్రారంబించడం జరిగిందని దిని ప్రధాన ఉద్దేశం దేశంలోని స్వయం సహాయక సంఘ సభ్యులను లక్షదీకారులను చేయడమే అని సంఘాలలో సభ్యులుగా ఉన్న మహిళా యొక్క సంవత్సర ఆదాయం సంవత్సరానికి కనీసం లక్ష రూపాయలు వచ్చే విధంగా వివిధ రకాల వ్యాపారాలు చేయుటకు , కావాల్సిన శిక్షణలు ప్రభుత్వం ద్వార ఇవ్వబడతయని వారు తెలిపారు. ఈ పథకం ద్వారా మహిళలకు వడ్డీ లేని రుణాలను బ్యాంకుల ద్వారా అందించడంతోపాటు ఎల్ఈడి బల్బులు సాంకేతిక పరిజ్ఞానం వాటిపై శిక్షణను ఇప్పిస్తూ మార్కెటింగ్ సౌకర్యాలను కల్పిస్తారని అన్నారు. ఈ కార్యక్రమమంలో ఏపిఎం కిరణ్ కుమార్, వి ప్రేమ్ రాజు ,కమ్యూనిటి కో ఆర్డినేటర్లు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని వాహనం ఢీకొని మహిళ మృతి

అక్షిత న్యూస్ రాయపర్తి



గుర్తుతెలియని లారీ ఢీకొని వృద్ధురాలు మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో గురువారం చోటుచేసుకుంది. మృతురాలి బంధువులు, స్థానిక ఎస్సై వద్దే సందీప్ తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన చింతనూరు ఆండాలు (70) అనే వృద్ధురాలు గురువారం ఉదయం బస్టాండ్ సమీపంలో వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై రోడ్డు దాటుతున్న క్రమంలో వరంగల్ నుంచి ఖమ్మం వైపు వెళ్తున్న లారీ అతివేగం తో వచ్చి ఆండాలను ఢీకొట్టింది. తీవ్ర గాయాలైన ఆండాలు అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమితం వర్ధన్నపేట ఏరియా ఆసుపత్రి తరలించినట్లు ఎస్సై తెలిపారు. మృతురాలి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నుటు ఎస్సై తెలిపారు.

# ఉచిత ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు పంపిణీ

అడవిదేవులపల్లి,అక్షిత ప్రతినిధి:-



అర్హులైన లబ్ధిదారులకు గ్యాస్ కనెక్షన్లు ఉచితముగా అందించడం జరుగుతుందని బీజేపీ నాయకులు కూరాకుల రవీంద్ర కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రం లోని స్థానిక బస్టాండ్ ఆవరణం నందు అర్హులైన 22 మంది మహిళలకు గ్యాస్ కనెక్షన్లను ఆయన చేతుల మీదుగా అందించారు.ఈ సందర్భంగా కూరాకుల రవీంద్ర కుమార్ మాట్లాడుతూ రేషన్ కార్డు కలిగి ఉండి ఇప్పటివరకు గ్యాస్ కనెక్షన్ లేని లబ్ధిదారులకు ఈ పథకము కింద ఉచితముగా గ్యాస్ కనెక్షన్లు అందజేయడం జరుగుతుందని అన్నారు.

## పెర్కవేడు ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

అక్షిత న్యూస్ రాయపర్తి

విద్యార్థులలో దాగి ఉన్న నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి స్వయం పరిపాలన దినోత్సవం లాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని జడ్పీహెచ్ఎస్ పెర్కవేడు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మండల నోడల్ అధికారి సుజన్ తేజ అన్నారు. గురువారం రోజు మండలంలోని పెరకవేడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన స్వయం పరిపాలన దినోత్సవం పాల్గొన్న విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులుగా అఖిల్ జిల్లా విద్యాశాఖ అధికారిగా అజాద్ మండల విద్యాశాఖ అధికారిగా అఖిల్ ఇతర విద్యార్థులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులుగా చేశారు.

# అంగరంగ వైభవంగా మంత్రి కూతురు వివాహం..

- నూతన వధువరులను ఆశీర్వదించిన గవర్నర్ తమిళసై, సీఎం రేవంత్ రెడ్డి
- మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రముఖలు,పార్టీ శ్రేణులు







అందోలు, అక్షిత ప్రతినిధిః

హైదరాబాద్ జేఆర్సీ కన్వెన్షన్ హాలులో గురువారం రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా కూతురు త్రిష, మణికంఠల వివాహం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వివాహా వేడుకకు రాష్ట్ర గవర్నర్ తమిళసై సౌందర రాజన్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టివిక్రమార్క, స్పీకర్ గడ్డం ప్రసాద్రావు, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్రెడ్డి, ఉత్తమ్ కుమార్రెడ్డి, జూపల్లి క్రిష్ణారావు, కొండ సురేఖ, మాజీ మంత్రులు కె. జానారెడ్డి, కేటిఆర్, హరీష్ రావు, ప్రణాళిక సంఘం ఉపాధ్యాక్షుడు చిన్నారెడ్డి, ఎమ్మెల్యేలు మందుల సామెల్, మదన్ మోహన్ రావు, పాడి కౌశిక్ రెడ్డి, నాయకులు వి.హనుమంతురావు, మధుయాష్కిగౌడ్, నీలంమధు ముదిరాజ్ తదితర ప్రముఖులతో పాటు ఇతర ఉన్నతాధికారులు హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు.

### నియోజకవర్గం నుండి పెద్దఎత్తున వెళ్లిన పార్టీ శ్రేణులు..

మంత్రి దామోదర రాజనిర్సింహా ప్రాతినిధ్యం వహిస్తున్న అందోలు నియోజకవర్గంతో పాటు ఉమ్మడి మెదక్ జిల్లా నుండి మంత్రి కూతురు త్రిషా వివాహానికి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో పాటు ముఖ్య నాయకులు, కార్యకర్తలు. జిల్లాల ఉన్నతాధికారులు వివాహా వేడుకకు హాజరైనారు. అందోలు జోగిపేట కౌన్సిలర్లు ఎస్. సురేందర్ గౌడ్, రంగ సురేష్,ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు), డాకూరి శంకర్, దుర్గేష్, నాగరాజు, అందోలు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఆకుల రాంబాబు, అందోలు యువజన కాంగ్రెస్ అద్యక్షుడు ప్రవీణ్ ముదిరాజ్ పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA


కృతి శెట్టి అందాల రచ్చ


# రాజుగారి అమ్మాయి ప్రేమాయణం



రవితేజ నున్నా, నేహ జురెల్ జంటగా నటిస్తున్న చిత్రం 'రాజుగారి అమ్మాయి నాయుడుగారి అబ్బాయి'. సత్యరాజ్ దర్శకుడు. ముత్యాల రామదాసు, నున్నా కుమారి నిర్మించారు. బుధవారం ట్రైలర్‌ను ఆవిష్కరించారు. గ్రామీణ నేపథ్యంలో లవ్, కామెడీ, సస్పెన్స్ నేపథ్యంలో ట్రైలర్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. కథానాయిక హత్య నేపథ్యంలో వచ్చే సన్నివేశాలు ఉత్కంఠగా అనిపించాయి. రాజుగారి అమ్మాయి ఎలా చనిపోయిందనే అంశం సస్పెన్స్‌ను మిగిల్చింది. దర్శకుడు మాట్లాడుతూ 'అందమైన గోదావరి పల్లెల నేపథ్యంలో సాగే ప్రేమకథా చిత్రమిది. కథలోని క్రైమ్ ఎలిమెంట్ ఆసక్తినిరేకెత్తిస్తుంది' అన్నారు. అన్ని కమర్షియల్ అంశాలతో ప్రేక్షకులు మెచ్చేలా ఈ చిత్రాన్ని తీర్చిదిద్దామని, మార్చి 9న విడుదల చేస్తున్నామని నిర్మాతలు పేర్కొన్నారు. నాగినీడు, ప్రమోదిని, జబర్దస్త్ బాబీ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: మురళీకృష్ణవర్మ, సంగీతం: రోషన్ సాలూరి, దర్శకత్వం: సత్యరాజ్.

# రియల్ హీరోస్ కథ ఇది

వరుణ్‌తేజ్ కథానాయకుడిగా శక్తిప్రతాప్‌సింగ్ హడా దర్శకత్వంలో రూపొందిన 'ఆపరేషన్ వాలెంటైన్' చిత్రం మార్చి 1న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సందర్భంగా చిత్ర నిర్మాతలు సిద్ధు ముద్దా, నందకుమార్ అబ్బినేని బుధవారం పాత్రికేయులతో ముచ్చటిస్తూ "ఫైటర్' తర్వాత ఎయిర్‌ఫోర్స్ నేపథ్యంలో భారీ నిర్మాణ విలువలతో తెరకెక్కిన చిత్రమిది. దర్శకుడు శక్తిప్రతాప్‌కు వీఎఫ్ఎక్స్ నేపథ్యం ఉంది. దాంతో సినిమాను అద్భుతంగా తీశాడు. గ్వాలియర్ ఎయిర్‌బేస్‌లో ప్రత్యేక అనుమతులు తీసుకొని ఈ సినిమా షూటింగ్ చేశాం. అందుకే ఎయిర్‌బేస్ విజువల్స్ చాలా నేచురల్‌గా, గ్రాండ్‌నెస్‌తో కనిపిస్తాయి' అన్నారు.






# పెళ్లి వార్తలపై స్పందించను

తన పెళ్లి గురించి సోషల్‌మీడియాలో వస్తున్న పుకార్లపై ఆగ్రహం వ్యక్తం చేసింది అగ్ర కథానాయిక తాప్సీ. మార్చి నెలాఖరున రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో వివాహం చేసుకోనుందని ప్రచారం జరుగుతున్నది. ఈ వార్తలపై తాప్సీ స్పందించింది. 'ఇలాంటి వార్తలను ఎందుకు ప్రచారం చేస్తారో అర్థం కాదు. నా వ్యక్తిగత జీవితానికి సంబంధించిన వ్యవహారాలపై సోషల్‌మీడియా వేదికగా స్పందించడం నాకు ఇష్టం ఉండదు. అందుకే ఈ విషయంపై ఏం మాట్లాడదలచుకోలేదు. భవిష్యత్తులో కూడా ఇలాంటి వార్తలపై స్పందించను' అంటూ సమాధానమిచ్చింది. దీంతో ఈ అమ్మడి పెళ్లి వార్తలకు చెక్ పడ్డట్లయింది. డెన్మార్క్‌కు చెందిన బ్యాడ్మింటన్ ప్లేయర్ మథియాస్ బోతో తాప్సీ గత కొన్నేళ్లుగా ప్రేమాయణాన్ని సాగిస్తున్నది. వీరిద్దరు కలిసి పలు ప్రైవేట్ కార్యక్రమాలకు హాజరైన ఫొటోలు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి. పదేళ్ల నుంచి అతనితో ప్రేమలో ఉన్నట్లు తాప్సీ గతంలో ఓ ఇంటర్వ్యూలో తెలిపింది. అయితే పెళ్లి విషయంపై మాత్రం స్పందించడానికి అనేక సందర్భాల్లో నిరాకరించింది. ప్రస్తుతం తాప్సీ హిందీలో 'ఫిర్ ఆయీ హసీన్ దిల్‌రుబా' చిత్రంలో నటిస్తున్నది.

# అద్భుత దృశ్యకావ్యంగా 'కన్నప్ప'

శ్రీకాళహస్తి స్థల పురాణం ఆధారంగా విష్ణు మంచు రూపొందిస్తున్న చిత్రం 'కన్నప్ప'. ఆయన టైటిల్ రోల్ పోషిస్తున్న ఈ సినిమాలో మోహన్‌లాల్, మోహన్‌బాబు, ప్రభాస్ వంటి అగ్ర తారలు భాగమవుతున్నారు. ముఖేష్ కుమార్ సింగ్ దర్శకుడు. పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కిస్తున్నారు. ఇదివరకే న్యూజిలాండ్‌లోని సుందరమైన లొకేషన్లలో 90 రోజుల పాటు తొలి షెడ్యూల్ చిత్రీకరణ జరిగింది.



# మోడీ పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు





**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ మార్చి 4, 5 తేదీల్లో తెలంగాణ రాష్ట్రంలో పర్యటించనున్న నేపథ్యంలో చేపట్టాల్సిన ఏర్పాట్లపై గురువారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రధాన మంత్రి పర్యటనకు సంబంధించి జరుగుతున్న ఏర్పాట్ల వివరాలను ఆమె అడిగి తెలుసుకున్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులను సిఎస్ ఆదేశించారు. ప్రధాన మంత్రి 4వ తేదీన ఆదిలాబాద్, మార్చి 5వ తేదీన సంగారెడ్డిలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడంతో పాటు రెండు చోట్ల బహిరంగ సభల్లో కూడా ప్రసంగిస్తారని ఆమె తెలిపారు. అందుకు అనుగుణంగా బ్లూ బుక్ ప్రకారం తగిన భద్రతా ఏర్పాట్లు, శాంతిభద్రతలు, ట్రాఫిక్, బందోబస్త్ ఏర్పాట్లు చేయాలని పోలీసు శాఖకు ప్రధాన కార్యదర్శి సూచించారు. విమానాశ్రయం, హెలిప్యాడ్‌లతో పాటు అన్ని వేదికల వద్ద తగినన్ని అగ్నిమాపక వాహనాలు ఏర్పాటు చేయాలని అగ్నిమాపక శాఖ అధికారులకు ఆదేశించారు. అవసరమైన వైద్య సదుపాయాలు ఏర్పాట్లు చేయాలని, ఆరోగ్య శాఖ అధికారులను కోరారు. ప్రధానమంత్రి కాన్వాయ్ పర్యటించే మార్గాలలో రోడ్లు పరిశీలించాలని ఏ వైన మరమ్మత్తులు ఉంటే యుద్ధప్రాతిపధికన పూర్తి చేయాలని పోలీసు, జీహెచ్ ఎంసీ రోడ్లూ భవణాల శాఖల అధికారులను ఆదేశించారు. ప్రధాని పర్యటించే అన్ని ప్రాంతాల్లో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని విధ్యుత్ శాఖను ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని, ప్రధానమంత్రి పర్యటన విజయవంతంగా జరిగేలా చూడాలని సూచించారు. డీజీపీ రవిగుప్తా, హోంశాఖ ముఖ్య కార్యదర్శి జితేందర్, ఫైర్ సర్వీసెస్ డీజీ నాగిరెడ్డి, పొలిటికల్ సెక్రటరీ రఘునందన్ రావు, హెల్త్ సెక్రటరీ క్రిస్టినా జోంగ్తు, గవర్నర్ సెక్రటరీ సురేంద్ర మోహన్, సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమీషనర్ హనుమంతరావు, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్, సీఎండీ టీఎస్‌పీడీసీఎల్ ముషారఫ్, ఇతర అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఆదిలాబాద్, సంగారెడ్డి కలెక్టర్లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు.

# మలేరియా కార్మికులకు పెంచిన వెయ్యి చెల్లించాలి



**వరంగల్, అక్షిత బ్యూరో:**

మహానగర పాలక సంస్థ యు ఎం ఎస్ బయాలజిస్ట్ మాధవ రెడ్డి కి తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగ కార్మిక సంఘం (ఐ ఎన్ టీ యూ సి) ఆధ్వర్యం లో పారిశుద్ధ కార్మికులకు గత సంవత్సరము పెంచినటువంటి వెయ్యి రూపాయల జీతాన్ని మలేరియా కార్మికులకు కూడా పెంచాలని మేమరండం ఇవ్వడం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మున్సిపల్ వర్కర్స్ ,ఓ ఎస్ జే ఏ సి, జీ డబ్ల్యూ ఎం సి అధ్యక్షులు పుల్ల రమేష్, జీ డబ్ల్యూ ఎం సి గ్రేటర్ మున్సిపల్ సంఘం అధ్యక్షులు పాశం రవి యాదవ్, ప్రధాన కార్యదర్శి డి. రమేష్, ఏకు సుధాకర్, హెల్త్ ఇన్స్పెక్టర్ బలబద్ర రవి, వేల్పుగొండ పరుశరాం, ఈర సురేందర్, అమ్మ విజయ్, అమ్మ వీరయ, కౌట%శీ% సుధాకర్, బొమ్మ ప్రవీణ్, బొమ్మ వేణుగోపాల్, మైదా ఆరోగ్యం, కుమ్మరి గౌతమ్ పాల్గొన్నారు.

# లోక్‌సభ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ ఉంటుందో.. పోతుందో.. ధర్మపురి అర్వింద్ సంచలన వ్యాఖ్యలు

**అక్షిత బ్యూరో:**



లోక్‌సభ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ ఉంటుందో.. పోతుందో తెలియదని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం కుర్చీని రేవంత్ నుంచి కోమటిరెడ్డి లాక్కుంటారని అన్నారు. కోమటిరెడ్డి ఆ తర్వాత సీఎం కుర్చీని లాక్కోవడానికి ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా కాచుకొని కూర్చున్నాడని కామెంట్ చేశారు. నిజామాబాద్ జిల్లా కేంద్రలో గురువారం బీజేపీ విజయ సంకల్ప యాత్ర ముగింపు బహిరంగ సభ నిర్వహించారు. కేంద్ర రోడ్లు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సభలో ధర్మపురి అర్వింద్ మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి, కవిత ఇద్దరూ ఒక్కటే అని.. ఇద్దరూ కలిసి నిజామాబాద్ అభ్యర్థిని డిసైడ్ చేస్తారని కామెంట్ చేశారు. రైతుబంధు నిధుల్లో కోమటిరెడ్డి రూ.2వేల కోట్లు, పొంగులేటి రూ.3వేల కోట్లు బిల్లుల కింద తీసుకున్నారని ఆరోపించారు. బీజేపీ గెలుపును ఎవరూ ఆపలేరని అన్నారు. రాష్ట్రంలో 14 సీట్లకు పైనే గెలుచుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.

# పోరుబిడ్డకు...ఓరుగల్లు ఎంపి బరిలో డా. రమేష్



మొదటి పేజీ తరువాయి

నడుంబిగించారు. ఎన్నో ఆత్మబలిదానాలు... పోరాటాల ఫలితంగా సిద్ధించిన తెలంగాణలో గత పదేళ్లుగా సీఎం కుర్చీలో తిష్ట వేసుకుని ఆసీనులైన కేసీఆర్ ఉద్యమ వీరులను పక్కకు పెట్టి ఉద్యమ ద్రోహులను అందలమెక్కించిన విషయం జగద్విదితమే. ఉద్యమంలో కేసీఆర్ వెన్నంటి క్రియాశీలక భూమిక పోషించిన తెలంగాణ జాక్ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం, విద్యుత్ జాక్ చైర్మన్ రఘు, తెలంగాణ ప్రభుత్వ డాక్టర్స్ జాక్ చైర్మన్, ఉస్మానియా జనరల్ హాస్పిటల్ ప్రొఫెసర్ డా. బొంగు రమేష్ (బరిగెల) తదితర నేత ఉద్యమాలకు ఊపిరి నిచ్చి అలు పెరుగని పోరు సాగించారు. రాజకీయ సంగ్రామం ఓ వైపు అధికారిక గణం మరోవైపు ...అంతా సమ్మిళితమై తెలంగాణ రాష్ట్ర సాధనే ఏకైక లక్ష్యంగా నీళ్ళు నిధులు,నియామకాలకై సాగించిన మహోజ్వలితమైన ఉద్యమ సంగ్రామ చరిత్ర టాప్ టెన్ లో తెలంగాణ ప్రభుత్వ డాక్టర్స్ జాక్ చైర్మన్, ఉస్మానియా జనరల్ హాస్పిటల్ ప్రొఫెసర్ డా. బొంగు రమేష్ (బరిగెల) క్రియాశీలక పాత్ర పోషించారు. అలాంటి చారిత్రాత్మకమైన ఉద్దండులను సైతం కేసీఆర్ చేసిన నయవంచన సమిధలో బలైన వారిలో డా.



రమేష్ కూడా ఉన్నారు. నాడు కేసీఆర్, కవిత, హరీష్ రావు ఎంతో అన్యోన్యంగా ఉన్నప్పటికి...తెలంగాణ సిద్దించాక..కేసీఆర్ పదేళ్ల పాలనలో డా. రమేష్ కు ఎలాంటి ప్రాతినిధ్యం లభించని పరిస్థితి. అయినప్పటికీ ఉద్యమ లక్షణాలను పుణికి పుచ్చుకున్న డా.రమేష్ నాటి ఉద్యమ ప్రస్థానం తీరులానే కేసీఆర్ పదేళ్ల పాలనలోనూ వైద్య ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలకు తోడు, చారిత్రాత్మకమైన ఉస్మానియా ఆసుపత్రి ... చిక్కి శల్యమై... శిధిలావస్థకు చేరి... పెచ్చులూడి... చికిత్సకు వచ్చిన



పేద రోగులపై పడి ప్రమాదాలకు గురైన పరిస్థితుల్లో కేసీఆర్ సర్కార్ పై డా.రమేష్ యుద్ధ భేరి మోగించారు. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు, నాటి వైద్య మంత్రి ఈటెల రాజేందర్ లతో పాటు ప్రతిపక్ష ఎమ్మెల్యేలు, ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ, అక్బరుద్దిన్ ఓవైసీలను కూడా కలిసి వినతి పత్రాలు సమర్పించారు. ధర్నాలు, ర్యాలీలు సాగించి ఉస్మానియా ఆసుపత్రి పరిస్థితిపై వైద్య ఉద్యోగులందరిని జాగృతం చేసి అవిశ్రాంత పోరు సాగించారు. డా.రమేష్ పోరాటాల ఫలితంగా అసెంబ్లీలో చర్చ జరిగింది. అయినప్పటికీ ఆసుపత్రి భవంతి నిర్మాణాన్ని ఇదిగో అదిగో అంటూ కేసీఆర్ కాలయాపన చేశారు. నవంబర్ లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్ సర్కార్ కు ప్రజలు చరమగీతం పలికి కాంగ్రెస్ సర్కార్ కు పట్టం కట్టారు. ఇక తెలంగాణ ప్రదేశ్ కమిటీ అధ్యక్షుడుగా రేవంత్ రెడ్డి చరిష్మాకు కాంగ్రెస్ హస్తిన పెద్దలు తెలంగాణ ముఖ్యమంత్రిగా పగ్గాలు అప్పగించారు. సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ లో ఉద్యమ వీరులకు




కాసింత ఉపశమనం లభిస్తుంది. కేసీఆర్ తీరుతో ఎలాంటి ప్రాతినిధ్యం... పదవులకు నోచుకోని వాళ్ళను హస్తం అక్కున చేర్చుకుని ఆదరిస్తుంది. తెలంగాణ జెఏసి ఛైర్మన్ ప్రొఫెసర్ కోదండరాంను గవర్నర్ కోటాలో ఎంఎల్ సీని చేసి పెద్దల సభకు పంపించారు. ప్రభుత్వ వ్యవహారాల్లోనూ క్రియాశీలక భూమికగా కోదండరాం వ్యవహరించనున్నారు. దీంతో నాటి తెలంగాణ సాధనకు పోరు సాగించినోళ్లకు సైతం కాసింత ఆదరణ లభించనుందన్న విశ్వాసం వ్యక్తమవుతుంది. అందులో భాగంగానే



ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గమైనవరంగల్ పార్లమెంట్ బరిలో అదే జిల్లాకు చెందిన పరకాల నియోజకవర్గ పరిధిలోని వెల్లంపల్లికి చెందిన బొంగుడా రమేష్ ( బరిగెల) సైతం కాంగ్రెస్ టిక్కెట్ ను ఆశించి దరఖాస్తును సమర్పించిన విషయం విదితమే. ఇప్పటికే కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ, సీఎం



రేవంత్ రెడ్డి, డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క మల్లు, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దామోదరం రాజనర్సింహ, కొండా సురేఖ తదితరులను కలిసి తమ అభ్యర్థిత్వంపై నిర్ణయం తీసుకోవాల్సిందిగా అభ్యర్థించారు. హస్తిన పెద్దలను సైతం కలిసి తమకు





వరంగల్ పార్లమెంట్ టిక్కెట్ కేటాయించాల్సిందిగా ప్రయత్నాలను ముమ్మరం చేశారు. తమ ఉద్యమ చరిత్ర, ఓ డాక్టర్ గా పేదలకు అందించిన సేవలు, వైద్య ఉద్యోగుల సమస్యల సాధనకు సాగించిన కృషికి తోడుగా మాదిగ సామాజిక వర్గానికి బలమైన ఓటు బ్యాంక్, స్థానికత, ఆర్థిక, అంగ బలం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని డా.రమేష్ పేరును ఖరారు చేసేందుకు అధిష్టానం పరిశీలిస్తుంది. వరంగల్, హనుమకొండ, జనగాం, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ఏడు అసెంబ్లీ స్థానాల పరిధిలో వరంగల్ పార్లమెంట్ విస్తరించి ఉంది. ఆయా నియోజకవర్గాల్లోని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మినహా అన్ని స్థానాలను కాంగ్రెస్ హస్తగతం చేసుకున్న సంగతి తెలిసిందే. ఆయా ఎమ్మెల్యేలతోనూ వరంగల్ పార్లమెంట్ పరిధిలోని అన్నివర్గాల ప్రజలతో ఉన్న సన్నిహిత సంబంధాలు డా. రమేష్ కు కలిసి వస్తున్నాయి. వరంగల్ ఈస్ట్ ఎమ్మెల్యే, మంత్రి కొండా సురేఖ, వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, వర్దన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావులను కలిసి తమకు అనుకులంగా వ్యవహరిం చాలని అభ్యర్థించారు.



ప్రజాప్రతినిధులు, ప్రజలతో సన్నిహిత సంబం ధాలు కల్గి ఉండడంతో కాంగ్రెస్ చేపట్టిన పలు సర్వేల్లోనూ డా. రమేష్ పేరు పతాక స్థాయిలోనే ఉన్నట్లు సమాచారం. అన్ని అంశా లను పరిగణనలోకి తీసుకుని ఎవరికి చోటిస్తారో! చూడాల్సిందే.

## బాల్యం...చదువు

వరంగల్ జిల్లా పరకాల నియోజకవర్గ పరిధిలోని వెల్లరల్లికి చెందిన బరిగెల ఉప్పలయ్య – లక్ష్మి దంపతుల పుత్రుడు డా.రమేష్. స్వంత ఇంట్లోనే తల్లి తండ్రులు, బ్రదర్, సిస్టర్ లతో కలిసి నివాసం ఉంటున్నారు. వృత్తి రీత్యా డా. రమేష్ హైదరాబాద్, వరంగల్ కు రాకపోకలు సాగిస్తున్నారు. డా.రమేష్ భార్య డా. హిమబిందు గైనకాలజిస్ట్, కుమారుడు నిషాంత్ వైద్య విద్యను అభ్యశిస్తుండగా కుమార్తె శ్రేష్ఠచదువుతుంది. వెల్లంపల్లిలోనే ప్రాథమికోన్నత విద్య 1 నుంచి 7 వ తరగతి వరకు, 8 నుంచి 10 వరకు జడ్ పి ఉన్నత పాఠశాల, నడికుడ, హన్మకొండ



ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్, కాకతీయ యూనివర్సిటీలో ఏడాది బీ ఫార్మసీ, ఆ తదుపరి కాకతీయ



మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ పూర్తి చేసి గాంధీ మెడికల్ కళాశాలలో ఎంఎస్ పూర్తి చేశారు. జాఫర్ ఘడ్, స్టేషన్ ఘన్ పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో 1998 నుంచి 2002 వరకు విధులు నిర్వర్తించారు. ఆ తదుపరి ఉస్మానియా జనరల్ హాస్పిటల్ లో అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, పదోన్నతి పొంది ఉస్మానియా జనరల్ హాస్పిటల్ లోనే ప్రొఫెసర్ ఆఫ్ జనరల్ సర్జరీగా విధులు నిర్వర్తిస్తున్నారు. హైదరాబాద్ లో స్వంతంగా 100 పడకల ఆసుపత్రి సతీమణి డా. హిమ బిందు గైనకాలజిస్ట్ పర్యవేక్షణలో సాగుతుంది.

## విద్యార్థి దశ నుంచే లీడర్

కాకతీయ మెడికల్ కళాశాలలో విద్యనభ్యసించే కాలంలోనే స్టూడెంట్ యూనియన్ జనరల్ సెక్రెటరీ, 2003 నుంచి 2006 వరకు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్





రాష్ట్ర అధ్యక్షుడుగా, ఐఎంఏ వరంగల్ బ్రాంచ్ సెక్రెటరీ, ఏపిజీడిఏ జాయింట్ సెక్రటరీ, వరంగల్, 2010 నుంచి 2014 వరకు రెండు పర్యాయాలు తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం ఫౌండర్, రాష్ట్ర అధ్యక్షులుగా సేవలందించారు. తెలంగాణ ఉద్యమంలో మెడికల్ జేఏసీ ఛైర్మన్ గా క్రియాశీలక పాత్ర పోషించారు. అప్పటి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ, అప్పటి ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ ల వద్ద తెలంగాణ ఆవశ్యకతను వివరించే బృందంలోనూ పొలిటికల్ జేఏసీ ఛైర్మన్ ప్రొఫెసర్ కోదండరాంతో కలిసి హాజరయ్యారు. యూపీఏ చైర్ పర్సన్ సోనియా గాంధీ చొరవ తో ఎట్టకేలకు సిద్ధించిన తెలంగాణలో పదేళ్లుగా కొనసాగిన తొలి తెలంగాణకు కేసీఆర్ సీఎంగా వ్యవహరించి తెలంగాణ ఉద్యమ కారులను అటుంచి పక్త్ రాజకీయం అంటూ తెలంగాణ ద్రోహులకు ప్రాతినిధ్యం... పదవులు కట్టబెట్టారు. నాటి నుంచి పదేళ్లుగా మరో పోరాట పంథాను ఎంచుకుని వైద్య ఉద్యోగుల సమస్యల సాధనకు, ఉస్మానియా ఆసుపత్రి నూతన భవంతికై కేసీఆర్ సర్కార్ పై ఉద్యమం సాగించి డా.రమేష్ చరిత్రను సొంతం చేసుకున్నారు. ఇదిలా ఉంటే...సామాజిక సమీకరణల్లోనూ ఎస్సీ మాదిగ కులానికి చెందిన డా. రమేష్ కు టిక్కెట్ కేటాయిస్తే ఇక కాంగ్రెస్ విజయ బావుటాను ఎగుర వేయనుంది. సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ అధిష్టానం ప్రతిష్టాత్మకంగా భావించే పార్లమెంట్ ఎన్నికలను అభ్యర్ధుల ఎంపికపై కసరత్తు మొదలెట్టింది. సమగ్రమైన అంశాలను పరిగణనలోకి తీసుకుని అభ్యర్ధులను ఎంపిక చేసేందుకు చర్యలు చేపట్టారు. నాటి ఉద్యమ రథసారథి, ప్రస్తుత ఎంఎల్ సీ, కాంగ్రెస్ సర్కార్ లో క్రియాశీలక భూమిక పోషించనున్న ప్రొఫెసర్ కోదండరాంతో కలిసి సాగించిన పోరుబిడ్డ డా.రమేష్ కు వరంగల్ ఎంపి టిక్కెట్ దక్కేనా? కాంగ్రెస్ అధిష్టానం ఎవరి వైపు మొగ్గు చూపిస్తారో? ఎలాంటి సమీకరణలకు చోటిస్తారో?వేచి చూడాల్సిందే




Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, Printed at Spoorthi Publication, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Published at H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Editor : Mathangi Guruvaiah, email: akshithatelugudaily@gmail.com, Cell: 9000556444 * RNI NO.APTEL/2011/37073

## చేర్యాల మున్సిపల్ అభివృద్ధికి కృషి




వార్త 3లో




www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

## తెలంగాణ దిక్సూచి

శుక్రవారం, 1 మార్చి 2024 పేజీలు : 8


# జర్నలిస్టుల సంక్షేమానికి కృషి

## తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జర్నలిస్టుల అవసరాలు, వారికి అందాల్సిన సంక్షేమం గురించి పూర్తిగా అవగాహన ఉందని, తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ గా నేడు పదవి బాధ్యతలు తీసుకున్న, కె. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్, సురవరం ప్రతా పరెడ్డి ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ, తనను చైర్మన్గా నియమించిన ముఖ్యమంత్రిని రెండు రోజుల క్రితం కలిసి ధన్యవాదాలు తెలిపిన సందర్భంలో రాష్ట్ర జర్నలిస్టుల సమస్యల గురించి క్షుణ్ణంగా చర్చించి నట్లు తెలిపారు. జర్నలిస్టులకు ఇవ్వాల్సిన ఇండ్ల స్థలాల విషయంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లకు ప్రభుత్వ స్థలాలను గుర్తించవలసిందిగా ప్రభుత్వం ఆదేశాలు ఇస్తున్నదని తెలిపారు. హైదరాబాద్ లోని జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్టు ...మిగతా 2లో



## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి వలసలు

వార్త 8లో



## మైనర్ డ్రైవింగ్‌లపై ప్రత్యేక దృష్టి : ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్

వార్త 8లో



## సంత్ సేవాలాల్ ఆశయ సాధనకు కృషి..బుర్రి శ్రీనివాస్ రెడ్డి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

శ్రీ శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందని నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. శ్రీశ్రీశ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహరాజ్ 285 జయంతి ఉత్సవాలలో భాగంగా గురువారం నల్గొండ పట్టణంలోని క్లాక్ టవర్ వద్ద నిర్వహించిన సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్స వాలకు ఆయన ...మిగతా 2లో

# పంచాయతీల ప్రగతికి విశిష్ట కృషి

## అందరి మన్ననలు పొందిన ఎంపిడిఓ జ్యోతిలక్ష్మి ఘన సన్మానంలో ఎంపిపి, అధికారులు



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

ఉద్యోగ రీత్యా ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలను మండలంలోని అన్ని గ్రామాలలో పకడ్బందీగా అమలు చేస్తూ అందరి మన్ననలు ఎంపీడీఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి పొందారని మిర్యాలగూడ ఎంపీపీ నూకల సరళ హనుమంతరెడ్డి అన్నారు. గురువారం మండల పరిషత్ సమావేశ మందిరంలో కార్యాలయ సిబ్బంది పంచాయతీ రాజ్ సెక్రటరీలు ఎన్ఆర్జిఇఎస్ సిబ్బంది ఆత్మీయ వీడ్కోలు సన్మాన మహోత్సవ కార్యక్రమం ఎంపీడీఓ ...మిగతా 2లో




## చేర్యాల మున్సిపాలిటీ బడ్జెట్ ప్రత్యేక సమావేశం

వార్త 8లో

# జర్నలిస్టుల సంక్షేమానికి కృషి

(మొదటి పేజీ తరువాయి)



హౌసింగ్ సొసైటీ సభ్యులు ఒక్కొక్కరు తమకు రావలిసిన ఇళ్ల స్థలాల కోసం 17 సంవత్సరాల క్రితం రెండున్నర లక్షల రూపాయలు కట్టారని, వారికి ఇవ్వాల్సిన ఇంటి స్థలాలు వెంటనే ఇవ్వడానికి కృషి చేస్తానని అన్నారు. గత 17 సంవత్సరాల లో దాదాపు 60 మంది జర్నలిస్టులు ఇంటి స్థలాలు అందకుండానే చనిపోయారని గుర్తు చేశారు.హైదరాబాద్ లో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఒకే చోట కాకుండా నగరానికి నాలుగు వైపుల గుర్తించి ఎవరికి ఎక్కడ ఇష్టముంటే అక్కడనే ఇస్తే బాగుంటుందని అన్నారు. జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చిన హెల్త్ కార్డులు అన్ని ఆసుపత్రులలో పనిచేసే విధంగా ఆదేశాలు ఇచ్చేలా కృషి చేస్తానని అన్నారు. లేదా జర్నలిస్ట్ కూడా కొంత సొమ్మును హెల్త్ కార్డు కోసం కట్టి మంచి చికిత్స అన్ని ఆసుపత్రులలో పొందే విధంగా ప్రయత్నిస్తామని అన్నారు. రాష్ట్రంలో అర్హత ఉన్న ప్రతి జర్నలిస్టుకు అక్రెడిటేషన్, ఇంటి స్థలం, హెల్త్ కార్డు వచ్చేలా కృషి చేస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి ముఖ్య పౌర సంబంధాల అధికారి, అయోధ్య రెడ్డి, జర్నలిస్ట్ పక్షపాతి అని, ఆయన సహకారంతో జర్నలిస్టులకున్న సమస్యల ను అధిగమించడానికి కృషి చేస్తానని అన్నారు. పత్రిక యాజమాన్యాలను పక్కనపెట్టి పత్రికా విలేకరులు జర్నలిజం ప్రమాణాలను పెంచడానికి కృషి చేయాలని అన్నారు. ప్రజల నుండి వ్యతిరేకత వస్తున్నది కనుక విలేకరులు జాగ్రత్తగా రిపోర్టింగ్ చేసి ప్రజా పక్షపాతిగా పనిచేయాలన్నారు. ఇండ్ల స్థలాల విషయంలో న్యాయపరమైన ఇబ్బందులు ఉంటే అడ్వకేట్ జనరల్ సలహాతో పరిష్కరిం చుకోవాలని ముఖ్యమంత్రి సలహా ఇచ్చారని అన్నారు. మీడియా అకాడమీకి కావాల్సిన బడ్జెట్, కార్యాలయానికి కావాల్సిన భవనం, అవసరమైన సిబ్బంది, అన్ని సౌకర్యాలు అందించే ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి తన ముఖ్య కార్యదర్శిని ఆదేశించారని తెలిపారు. ముఖ్యమంత్రి ముఖ్య పౌర సంబంధాల అధికారి, అయోధ్య రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇవ్వాల్సిన ఇండ్ల స్థలాల విషయంలో కొంత కాలయాపన జరిగిన విషయం వాస్తవమని, వారికి గౌరవప్రదంగా రావలసిన ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి సానుకూలంగా ఉన్నారని అన్నారు, త్వరలోనే దీనిని పరిష్కరించాలన్నదే ప్రభుత్వ ఆలోచన అని తెలిపారు. సమాచార పౌర సంబంధాల శాఖ, ప్రత్యేక కమిషనర్, హనుమంతరావు మాట్లాడుతూ జర్నలిజం లో పుట్టి, పెరిగి వారి అవసరాల గురించి క్షణం క్షణం ఆలోచించే వ్యక్తి శ్రీనివాసరెడ్డి, మీడియా అకాడమీ చైర్మన్ గా రావడం జర్నలిస్టుల అదృష్టమని అన్నారు. సమాజంకోసం తపించే వ్యక్తి జర్నలిస్ట్ అని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. మానవీయ కథనాలు ఎన్నో రాసి ప్రభుత్వం దృష్టికి, సమాజం ఉన్న లోటుపాట్లను తెచ్చేవాడు జర్నలిస్టు, అట్టి సమాజసేవకుడికి సదుపాయాలు కల్పించడానికి, అధికారిగా తన బాధ్యతలు నిర్వర్తిస్తానని అన్నారు.కార్యక్రమంలో సీనియర్ సంపాదకులు రామచంద్ర మూర్తి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ జాతీయ మీడియా సలహాదారు దేవులపల్లి అమర్, ఆంధ్రజ్యోతి సంపాదకులు, శ్రీనివాస్, సియాసత్ ఉర్దూ దిన పత్రిక సంపాదకులు, ఆమెర్ అలీ ఖాన్, అకాడమీ సెక్రటరీ, నాగులపల్లి వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు. యూనియన్ నాయకుడు విరాహాత్ అలీ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

# సంత్ సేవాలాల్ ఆశయ సాధనకు కృషి..బుర్రి శ్రీనివాస్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)






ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశయ సాధనకు కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ సామాజిక సంఘసేవకర్త మాత్రమే కాకుండా ఆధ్యాత్మిక గురువు అని అన్నారు. ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బ గోని రమేష్ ,ఆల్ ఆల్ ఇండియా బంజారా సేవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రనాయక్ జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ , అధ్యక్షులు అడిషనల్ ఎస్పీ రాములు నాయక్ , ఎంపీపీ జెడ్పిటిసి లక్ష్మయ్య వార్డు కౌన్సిలర్ ప్రదీప్ నాయక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శంకర్ నాయక్ బంజారా ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులు జగన్ సింగ్ గిరిజన ఉద్యోగ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సక్రు నాయక్, బంజారా సేవా సంఘం రాష్ట్ర నాయకులు ప్రేమా నాయక్, జనరల్ సెక్రెటరీ బిక్కు నాయక్, జిల్లా లీగల్ అడ్వైజర్ నాగార్జున నాయక్, కార్మిక సంఘం అధ్యక్షులు నగేష్, జిల్లా పరిశ్రమల మేనేజర్ కోటేశ్వరరావు, డిసిహెచ్ఎస్ మాతృ నాయక్, జిల్లా అధికారులు ఈ ఈ శ్రీనివాస్ నాయక్, సిపిఓ మాన్య నాయక్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి గృహ నిర్మాణ శాఖ పీడీ, ఇన్చార్జి డిటిడబ్ల్యు రాజ్ కుమార్ అధ్యక్షత వహించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే పల్లా

**చేర్యాల,ఫిబ్రవరి 29 అక్షిత ప్రతినిధి:**

సిద్దిపేట జిల్లా కరీంనగర్ బైపాస్ రోడ్డున ఉన్న వివిఎస్ ఫంక్షన్ హాల్ లో గురువారం జరిగిన చేర్యాల మండలానికి చెందిన ప్రముఖ జర్నలిస్ట్ జిల్లా అజయ్ కుమార్ వారి మేనకోడలు వివాహ వేడుకలో, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వాదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వివాహ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే వెంట,నాయకులు పి వెంకట్ రెడ్డి, గదరాజు చందు తదితరులు ఉన్నారు.



# పంచాయతీల ప్రగతికి విశిష్ట కృషి





(మొదటి పేజీ తరువాయి)

ఎం.శేషగిరి శర్మ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ సరళ హనుమంతరెడ్డి మాట్లాడుతూ నిరంతరం అభివృద్ధిలో మిర్యాలగూడ మండలం ముందంజలో ఉండే విధంగా జ్యోతిలక్ష్మి పని చేశారన్నారు. పంచాయతీ రాజ్ ఎఈ చిల్లంచర్ల ఆదినారాయణ మాట్లాడుతూ అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు సమీక్షా సమావేశాలు నిర్వహించడం తోపాటు పనులు పూర్తయ్యే విధంగా చొరవ తీసుకున్నారని తెలిపారు. ఎంఇఓ మాలోతు బాలాజీనాయక్ మాట్లాడుతూ మండలంలో పాఠశాలల అభివృద్ధికి సహకారం అందించారన్నారు. ఎంపీడీఓ శర్మ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను అన్ని గ్రామాలలో అమలు చేస్తూ మండల అభివృద్ధికి అందరూ సమన్వయంతో పని చేసే విధంగా కృషి చేస్తానన్నారు. మిర్యాలగూడ మండల పరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్, అడవిదేవులపల్లి ఇన్చార్జ్ ఎంపీడీఓ కర్ణాకర్ రావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను మండలంలో పూర్తి చేసేందుకు కృషి చేశారన్నారు. శ్రీనివాస్ నగర్ గ్రామపంచాయతీకి జిల్లా రాష్ట్రస్థాయిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలుతో ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డు పొందడంలో ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి కృషి ఎంతో గానో ఉందని పలువురు అధికారులు, సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పేర్కొన్నారు. అనంతరం శాలువాలు, పూలమాలలు, బోకేలు, మెమొంటోలను అందజేసి ఘనంగా ఎంపిడిఓ జ్యోతిలక్ష్మిని సన్మానించారు. సీనియర్ జర్నలిస్టులు ఖాజా హమీదుద్దీన్, ఎండి.అస్లాం, జంగా లక్ష్మణ్ యాదవ్, బొంగరాల మట్టయ్య, మంద సైదులు, రాంప్రసాద్ సన్మానించారు. కార్యక్రమంలో అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# చేర్యాల మున్సిపల్ అభివృద్ధికి కృషి

**-పార్టీలకు అతీతంగా అభివృద్ధి పాలన చేపట్టాలి**

**-అప్పుడే ప్రజలకు మేలు జరుగుతుంది**

**-అధికారులు బాధ్యతతో పనిచేయాలి**

**- బడ్జెట్ సమావేశంలో ఎమ్మెల్యే పల్లా**

**చేర్యాల,ఫిబ్రవరి 29 అక్షిత ప్రతినిధి:**

చేర్యాల మున్సిపల్ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తా పార్టీలకు అతీతంగా అభివృద్ధి పాలన చేపట్టాలి అప్పుడే ప్రజలకు మేలు జరుగుతుందని జనగామ ఎమ్మెల్యే డాక్టర్.పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు.గురువారం చేర్యాల పట్టణ మున్సిపాలిటీ 2024-25 ప్రత్యేక బడ్జెట్ సమావేశానికి ఎమ్మెల్యే డాక్టర్. పల్లా రాజేశ్వర్ రెడ్డి హాజరైయ్యారు..ఈ సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ స్వరూప రాణి అధ్యక్షతన, ఎమ్మెల్యే రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, కమిషనర్, సిబ్బందితో కలిసి పట్ట ణానికి సంబంధించిన పలు అభివృద్ధి పనుల గురించి ఈ బడ్జెట్ సమావేశంలో చర్చించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్లు వివిధ వార్డుల్లో నెలకొన్న సమస్యలు తెలుపుతూ పట్టణాభివృద్ధికి సలహాలు, సూచనలు చేశారు.

**-కౌన్సిల్ తీర్మానం పొందితేనే పనులు చేపట్టాలి.. (ఎమ్మెల్యే పల్లా )**

కౌన్సిల్ తీర్మానం పొందిన తరువాతనే అభివృద్ధి పనులు చేపట్టాలని ఎమ్మెల్యే పల్లా సూచించారు. పన్నులు కొంత మంది చెల్లించిన కూడా చెల్లించలేదని నోటీసులు వస్తున్నాయని తమ దృష్టికి వచ్చింది..వెంటనే ఈ సమస్యను పరిష్కారం చేయాలి..మున్సిపల్ అభివృద్ధికి, ప్రజా సమస్యలను నెరవేర్చడానికి ఏమి చేయాలో ఆలోచించాలన్నారు. మధ్యలో నిలిచి పోయిన అభివృద్ధి పనులను సవ్యంగా సాగేందుకు సహకరిం చాలని కోరారు. కౌన్సిలర్లు ప్రజల్లో ఉంటు వార్డుల్లో నెలకొన్న సమస్యలను తెలుసుకొని వెంటనే పరిష్కారించాలన్నారు. అనంతరం అధికారులు కూడా నిర్లక్ష్యం చేయకుండా బాధ్యతతో విధులు నిర్వర్తించాలన్నారు. అనంతరం మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ. ఇక నుంచి అందరం ఐక్యంగా ఉంటూ చేర్యాల మున్సిపల్ అభివృద్ధికి కృషి చేద్దామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అంకు గారి స్వరూప రాణి, వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రమేష్ మరియు కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లేష్ కు సన్మానం



**మునుగోడు, అక్షిత ప్రతినిధి:**

ఘనంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నేరేటి మల్లేష్ కు స్థానిక ప్రజా సంఘాల నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక మరియు బిసి సంక్షేమ సంఘం తో పాటు అనేక ప్రజా ఉద్యమాలకు మద్దతుతో పాటు దేశ ప్రజలు ఎదుర్కొంటున్న కుల గణన ను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోని వర్గీకరణ చేసే విధంగా పోరాటాలకు సిద్ధం అవుతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు పి రవితేజ, సమాచార సాధన సమితి రాష్ట్ర హై పవర్ కమిటీ సభ్యులు జె బాబు, ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం నాయకులు జె సునీల్, కె సందీప్ ,సురేందర్, డి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వాణి హై స్కూల్ లో 25వ వార్షికోత్సవ వేడుకలు...!

**జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి...!!**






**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్న పేట మండలకేంద్రంలోని వాణి హై స్కూల్ లో గురువారం ఏర్పాటు చేసిన 25వార్షికోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు..ఈ సందర్భంగా ముందుగా ఎమ్మెల్యే పల్లాకు ఘనంగా విద్యార్థులతో కలిసి పాఠశాల యాజమాన్యం స్వాగతం పలికారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన చేసినంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు...జీవితంలో ఉన్నత స్థానాల్లో ఉండాలంటే విద్య వల్లనే సాధ్యం..విద్యార్థులు కష్టపడి కాదు..ఇష్టపడి చదవాలని పేర్కొన్నారు. బంగారు భవితకు పునాది అయినటువంటి పదవ తరగతి పరీక్షలు బాగా రాయాలని రాబోయే రోజుల్లో మీరు కూడా ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఎమ్మెల్యే పల్లా కోరారు..అనంతరం విద్యార్థులకు బహుమతులు అందచేశారు..అదే విధంగా ఎమ్మెల్యే పల్లాను పాఠశాల యాజమాన్యం శాలువాతో ఘనంగా సన్మానించారు... వార్షికోత్సవ కార్యక్రమంలో వాణి స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# రామచంద్రారెడ్డి అనే వ్యక్తి కనబడుటలేదు

**నాంపల్లి, అక్షిత న్యూస్:**

మండలంలోని గట్ల మల్లేపల్లి గ్రామానికి చెందిన మునగాల రామచంద్రారెడ్డి అనే వ్యక్తి ఏడు రోజుల నుండి కనబడుట లేదు ఆచూకీ తెలిసినవారు. దయచేసి ఈ ఫోన్ 8978414047.9398779483.8939518193. నెంబర్లకి ఫోన్ చేసి తెలుపగలరని వారి కుటుంబ సభ్యులు కోరుకుంటున్నారు.



# సూరంపల్లి రామారావు పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**-కాంగ్రెస్ నేత పరికపల్లి శ్రీనివాస్**

**-దుండగులను వెంటనే శిక్షించాలి**



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ప్రజాసేవే పరమావధిగ పనిచేస్తున్న కాంగ్రెస్ జిల్లా నాయకులు కొణిజర్ల సర్పంచ్ సూరంపల్లి రామారావు ను అభినందించాల్సింది పోయి ప్రతిపక్షాలు చేస్తున్న దాడిని మానుకోవాలని కాంగ్రెస్ నేత పరికపల్లి శ్రీనివాసరావు అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రామారావు రాజకీయ జీవితం ఒక తెరిచిన పుస్తకం అని మచ్చలేని రాజకీయ నేత అని అన్నారు. సర్పంచ్ గా బాధ్యతలు స్వీకరించి మండలాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి పదంలో నడిపిస్తుంటే అభివృద్ధిని చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు రామారావు పై హత్య ప్రయత్నం కత్తులతో విచక్షణ రహితంగా గాయపరచి దాడి చేసిన దుండగులపై పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నేత పరికపల్లి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోవడం చాలా బాధాకరం అని అన్నారు. అదే విధంగా ఈ ఘటన జరగడం మూడోసారి అని అన్నారు. ఎవరో దుండగులు కాంగ్రెస్ నేతను గాయపరచడం చాలా బాధాకరం అని అన్నారు. ఎవరైతే దోషులు ఉన్నారో వాళ్లను కఠినంగా శిక్షించి మరల ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కాంగ్రెస్ తరపున కోరారు. తీవ్రంగా గాయపడి ఖమ్మంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రామారావు ని ఆయన పరామర్శించారు దాడి జరిగిన తీరుని అడిగి తెలుసుకున్నారు. బాధితుడి ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ప్రతిపక్షాల చిల్లర రాజకీయాల వల్ల రామారావు గౌరవ ప్రతిష్ట లకు ఎలాంటి భంగం కలిగించవని ప్రజలంతా కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారని ప్రతిపక్షాలు గుర్తించాలన్నారు.

# కోదాడ పిఎసిఎస్ వైస్ చైర్మన్ బుడిగం నరేష్ ఎమ్మెల్యే పద్మావతి సమక్షంలో కాంగ్రెస్లో చేరిక

**కోదాడ అక్షిత ప్రతినిధి**

కోదాడ పిఎసిఎస్ వైస్ చైర్మన్ బుడిగం నరేష్ తన అనుచర వర్గంతో గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పద్మావతి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. గతంలో బీఆర్ఎస్ పార్టీలో ఉన్న ఆయన ఆ పార్టీకి రాజీనామా చేశారు. ఎమ్మెల్యే పద్మావతి బుడిగం నరేష్ కు పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని బుడిగం నరేష్ ను కోరారు. కాగా నరేష్ వెంట పదహారో వార్డుకు చెందిన కార్యకర్తలు నజీర్ సాయి లక్ష్మీనారాయణ ఉమా మహేష్, ఆనంద్ శివ రఘు గోపి శ్రీకాంత్ శ్రీధర్ మున్న తదితరులు నరేష్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు పిఎసిఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, పలువురు కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిజం లో గోల్డ్ మెడల్ సాధించిన సీనియర్ జర్నలిస్టు "డాక్టర్" బంటు కృష్ణను సన్మానించిన టిఎస్ జే ఏ జర్నలిస్టులు. టీఎస్ జేఏ రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరు యాదగిరి

## ప్రజలకు జర్నలిజం వృత్తి ఆదర్శంగా ఉండాలి గోల్డ్ మెడల్ అవార్డు గ్రహీత "డాక్టర్" బంటు కృష్ణ



**సూర్యాపేట /అక్షిత ప్రతినిది :**

పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం నుంచి జర్నలిజంలో పిహెచ్ డి చేసి డాక్టరేట్ పట్టా పొందడంతో పాటు బంగారు పతకాన్ని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా అందుకున్న సీనియర్ జర్నలిస్టు, రాష్ట్ర ఉత్తమ జర్నలిస్టు అవార్డు గ్రహీత "డాక్టర్" బంటు కృష్ణను తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరి యాదగిరి, రాష్ట్ర కమిటీ,ఉమ్మడి జిల్లా కమిటీ, సభ్యులు గురువారం సాయంత్రం బంటు కృష్ణ గృహానికి వెళ్లి ఆయనను శాలువాలతో ఘనంగా సన్మానించి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా కందుకూరి యాదగిరి మాట్లాడుతూ పాత్రికేయ రంగంలో గత 30 సంవత్సరాలుగా స్థానిక వార్తలతో పాటు జాతీయ అంతర్జాతీయ కథనాలతో వివిధ పత్రికల్లో వార్త కథనాలు రాస్తూ ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉండి జర్నలిజం పై తన చేసిన ప్రత్యేక పరిశోధన, అధ్యయనం ద్వారా పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం నుండి రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ సాధించడం పట్ల జర్నలిస్టు సమాజం అంతా హర్షిస్తుందని తెలిపారు. జర్నలిజం అంటేనే కత్తి మీద సాము లాంటి వృత్తి అని, ఇలాంటి వృత్తిలో అనేక ఆటుపోట్లు ఎదుర్కొంటూ తనతోటి జర్నలిస్టులకు, కొత్తగా జర్నలిజం రంగంలోకి వచ్చిన వారికి, వస్తున్న వారికి అనేక సలహాలు, సూచనలు చేస్తూ అందిస్తూ మార్గదర్శకుడుగా ఉంటూ, జర్నలిస్టు వృత్తికి వన్నె తీసుకొస్తూ జర్నలిజంలో అగ్ర శిఖరాలకు చేరుకొని అరుదైన ఘనతను బంగారు పతకం సాధించి సూర్యాపేట పేరును దిగంతాలకు చాటి మంచి పేరు తీసుకొచ్చిన బంటు కృష్ణ ఎంతోమంది పాత్రికేయులకు ఆదర్శంగా నిలబడ్డారని ప్రశంసించారు. జర్నలిస్టుల అసోసియేషన్లకు, యూనియన్లకు అతీతంగా గోల్డ్ మెడల్ సాధించిన బంటు కృష్ణ ను సన్మానించడం తమ వృత్తిని గౌరవిస్తున్నట్లు భావిస్తున్నామన్నారు. జర్నలిస్టులు అందరూ ఐకమత్యంగా ఉండి ఒకరినొకరు గౌరవించుకోవాలని, ఎక్కడా చులకన కావద్దని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత బంటు కృష్ణ మాట్లాడుతూ జర్నలిజం లో గోల్డ్ మెడల్ సాధించిన తనను తోటి సహచర జర్నలిస్టులు గుర్తించి సన్మానించడం పట్ల హర్షం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలుపుతూ సమాజానికి జర్నలిస్టులు ఆదర్శంగా ఉండాలని అన్నారు. అందరూ సమానం,అందరికీ విద్య ఉండాలి అని కోరుకునే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భావజాలం కలిగి ప్రజలు ముఖ్యంగా జర్నలిస్టులు కొనసాగాలని తెలిపారు.అనంతరం స్వీట్లు పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ధూపాటి శ్యాంబాబు,రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ దుర్గం బాలు,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రఘువరన్ ఆచార్యులు, ఉమ్మడి నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శి మామిడి సైదయ్య, సూర్యాపేట పట్టణ కార్యదర్శి తప్పి అనిల్,అసోసియేషన్ సభ్యులు వెంకట్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 16న జాతీయ లోక్ అదాలతను సద్వినియోగం చేసుకోండి...

## రాజీ మార్గమే..రాజా మార్గం...

## జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి డి.రవీంద్ర శర్మ...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ జనగామ. జిల్లా కోర్టు మార్చి 9వ తారీఖున జరగవలసిన జాతీయ లోక్ అదాలత్...మార్చి 16వ తారీకు కి మార్చటం జరిగినది. మార్చి 16వ తేదీన జరిగే జాతీయ లోక్ అదాలత్ ని అందరు సద్వినియోగం చేసుకోవాలి . గురువారం రోజు జనగామ జిల్లా కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి మరియు చైర్మన్ జనగామ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ డి రవీంద్ర శర్మ గారి ఆదేశాల మేరకు ఈ ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగింది జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, న్యూ ఢిల్లీ మరి యు తెలంగాణ న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు మార్చి 16 వ తేదీ 2024 రోజున జనగామ జిల్లా లోని అన్ని కోర్ట్ లలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుంది . కోర్ట్ లందు పెండింగ్ లో ఉన్న కేసులు కానీ ఇదివరకు కోర్ట్ ముందుకు రాని కేసులు కానీ పరిష్కరించుకునే/రాజీ చేసుకునే వేదిక ఈ లోక్ అదాలత్ .లోక్ అదాలత్‌లో కేసు దాఖలు చేసినప్పుడు కోర్టు రుసుము చెల్లించాల్సిన అవసరం లేదు. న్యాయస్థానంలో పెండింగ్‌లో ఉన్న సివిల్ కేసు లోక్



అదాలత్‌కు పంపబడి, ఆ తర్వాత పరిష్కరించబడినట్లయితే, వాస్తవానికి కోర్టులో చెల్లించిన కోర్టు రుసుము కూడా పార్టీలకు తిరిగి చెల్లించబడుతుంది. లోక్ అదాలత్ ద్వారా ఇరు వర్గాలు తక్షణ పరిష్కారం పొందవచ్చు మరియు ఇరు వర్గాలు గెలిచినట్టే. ఈ లోక్ అదాలత్ ల ద్వారా సమయం మరియు డబ్బు వృధా కాకుండా ఉంటుంది మరియు లోక్ అదాలత్ తీర్పు తో ఇరు పక్షాల మధ్య మంచి సంబంధాలు ఏర్పడతాయి.ఈ జాతీయ లోక్ అదాలత్ లో రాజీకి పడదగ్గ క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, కుటుంబ తగాదా కేసులు, డబ్బు రికవరీకి సంబంధించిన కేసులు మోటార్ వెహికల్ యాక్సి డెంట్ కేసులు, చిట్ ఫండ్ కేసులు, ఎలక్ట్రిసిటీ కేసులు, చెక్కు బౌన్స్ కేసులు మరియు ఇతర రాజీకి వీలున్న కేసులు సులభంగా పరిష్కరించుకోవచ్చు. ఇట్టి అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి.

# ఆలింపూర్ డీలర్ సేవలు అభినందనీయం. ..ఎంపీటీసీ మసూద్...



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం అలింపూర్ గ్రామ డీలర్ ఐలమ్మ (రేషన్ కార్డ్) ఈ. కే . వైసి చివరి రోజు కాబట్టి ఈ కే వైసి చేయించు కొక పోతే రేషన్ బియ్యం కోల్పోయే ప్రమాదం ఉన్నందున...వయోవృద్ధులు నడవ లేనటువంటి వారి కి ఇంటి ఇంటికి వెళ్లి ఈ కే వైసీ చేయించడం. ఎంతో అభినందనీయమని, డీలర్ సేవలను ఆలింపూర్ ఎంపీటీసీ మొహమ్మద్ మసూద్ , గ్రామస్థులు అభినందించారు...

# తెలంగాణ గణిత ఫోరమ్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యుడిగా గా కందగట్ల సురేశ్

**వరంగల్, అక్షిత బ్యూరో:**



జిల్లా రాష్ట్ర గణిత ఫోరంలలో వెన్నంటి ఉండి సేవలు అందిస్తున్న కందగట్ల సురేశ్ ని జడ్పి.హెచ్.ఎస్. వనస్థలిపురం, హైదరాబాదు లో ఇటీవల జరిగిన తెలంగాణ గణిత ఫోరం(టి. మ్. ఎఫ్) రాష్ట్రస్థాయి ఎన్నికలలో మొదటి స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తద్వారా హనుమకొండ జిల్లాకు రాష్ట్రములో సముచిత స్థానము ఏర్పడింది. సురేశ్ ప్రస్తుతము ప్రభుత్వ ఉన్నత పాఠశాల, వడ్డేపల్లి, హనుమకొండ యందు గణిత ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. వీరి ఎన్నిక పట్ల హనుమకొండ జిల్లా గణిత ఫోరం అధ్యక్ష, కార్యదర్శులు తౌటం భాస్కర్, బోయినపల్లి మహేష్, కోశాధికారి పుల్లూరి మల్లికార్జున్, కంది శ్రీనివాస్ రెడ్డి, రఘురామ్, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు శ్యామ్ సుందరా చార్యులు, సమస్త జిల్లా గణిత ఉపాధ్యాయులు అభినందనలు తెలి యజేస్తూ జిల్లాకు సముచిత స్థానం కలిగినందుకు హర్షం వెలిబుచ్చారు.

## దేశం పట్ల అగౌరవంగా మాట్లాడిన సింగర్ చిన్మయిపై కేసు నమోదు చేసిన ఎచ్.సి.యు విద్యార్థి కుమార్ సాగర్

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

స్టార్ సింగర్ చిన్మయి శ్రీపాద భారత దేశం పట్ల మాట్లాడిన అగౌరవమైన, అనుచిత వ్యాఖ్యలు ఖండిస్తూ గచ్చిబౌలి పోలీసు స్టేషన్ లో కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. సీనియర్ నటి అన్నపూర్ణమ్మ కి కౌంటర్ గా సింగర్ చిన్మయి శ్రీపాద మాట్లాడుతూ మధ్యలో భారత దేశాన్ని స్టుపిడ్ కంట్రీ( చెత్త దేశం) గా, భారత దేశంలో పుట్టడం నా కర్మా అని చిన్మయి ఇన్‌స్టాగ్రామ్ వేదిక అన్నారు. అన్నపూర్ణమ్మ కి ఏమైనా చెప్పలనుకుంటే అమే గురించి మాత్రమే చెప్పాలి కానీ భారత దేశాన్ని తక్కువ చేసి మాట్లాడడం సరైన పద్ధతి కాదు. భారతదేశంలో ఉంటూ భారతదేశ సౌకర్యాలు అనుభవిస్తూ, భారత దేశపు గాలి పీల్చి. భారత దేశం లో పుట్టడమే కర్మ అనడం, భారతదేశం ఒక చెత్త దేశం అని అనటం బాధని మరియు కోపాన్ని కలిగించే విషయం. బాధ్యత గల పౌరుడిగా భారత దేశం పట్ల అగౌరవమైన , అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని క్షమాపణ చెప్పాలి అని గచ్చిబౌలి పోలీసు స్టేషన్ లో కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. సింగర్ చిన్మయి శ్రీపాద పై తగిన చర్యలు తీసుకోవాలని పోలీసు వారిని కోరడంజరిగింది.

# ట్టభద్రులు తమ ఓటు హక్కు నమోదు సరి చూసుకోవాలి: జిల్లా కలెక్టర్ రిజ్వన్ బాషా

**నవంబర్ 1,2020 నాటికి డిగ్రి ఉత్తీర్ణత సాధించిన పట్టభద్రులు అర్హులు**

**గతంలో పట్టభద్ర ఓటర్లు తమ ఓటు నమోదు చేసుకున్నప్పటికి తిరిగి మరల నమోదు చేసుకోవాలి**

**జిల్లాలోని పట్టభద్రులు, విద్యార్థిని, విద్యార్థులు, వివిధ ప్రభత్వ ప్రైవేటు సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులు,అధికారులు ఓటరుగా నమోదు చేసుకోవాలి....**

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లాలోని పట్టభద్రులు,24.02.2024 రోజున పట్టభద్ర ఓటర్ల ముసాయిదా జాబితా ప్రచురణ చేయడం జరిగిందని ,ఈ జాబితాలో జనగామ జిల్లాలో పురుషులు 13991, స్త్రీలు 7878, థర్డ్ జెండర్ 1,మొత్తం 21870 పట్టభద్రులు ఓటరుగా నమోదైనారని, జనగామ జిల్లాలోని పట్టభద్రులు తమ ఓటు హక్కు నమోదును సరి చూసుకోవాలని,అర్హులైన పట్టభద్ర ఓటర్లుమార్చి 14 లోపు ఫారం18ద్వారా (ఆన్ లైన్)లేదా సంభందిత తహసిల్దార్ కార్యాలయాలలో ధరకాస్తు చేసుకోవచ్చుని,అనర్హత కలిగిన వారు జాబితాలో నమోదైనచో అభ్యంతరాలు తెలపాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ వెల్లడించినారు.

**ఆన్లైన్ అప్లికేషన్స్ కొరకు వెబ్సైట్**



వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎన్నికలకు జిల్లా లోని పట్టభద్రులు తమ ఓటహక్కును మార్చి 14 లోపు ఫారం 18 (ఆన్లైన్ / ఆఫ్ లైన్) ద్వారా లేదా మండల తహసిల్దార్ కార్యాలయంలో, రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రకటనలో తెలిపారు.నవంబర్ 1,2020 నాటికి డిగ్రి ఉత్తీర్ణత సాధించిన పట్టభద్రులు ఇందుకు అర్హులన్నారు. గతంలో పట్టభద్ర ఓటర్లు తమ ఓటు నమోదు చేసుకున్నప్పటికి తిరిగి మరల నమోదు చేసుకోవాలని తెలిపారు. పట్టపద్రుల ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకున్న వారి విద్యార్హత సర్టిఫికెట్ల కాపీలు గెజిటెడ్ అధికారిచే ధ్రువీకరించి సమర్పించాలని అన్నారు. నవంబర్ 1 ,2020 నాటికి డిగ్రీ ఉత్తీర్ణత సాధించిన పట్ట భద్రులంతా ఓటర్లుగా నమోదు చేసుకునేందుకు అర్హులని కలెక్టర్ తెలిపారు.మార్చి 14 లోపు ఫారం 18 ద్వారా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు జాబితాలో నమోదు కొరకు దరఖాస్తులు స్వీకరిస్తామని, మార్చి 14 లోపు డ్రాఫ్ట్ ఓటరు జాబితా పై క్లెయిమ్స్ మరియు అభ్యంతరాల స్వీకరిస్తామని, మార్చి 29 లోపు సదరు అభ్యంతరాలను పరిష్కరించి, ఏప్రిల్ 4న తుది ఓటరు జాబితా విడుదల చేస్తామని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మెగా డీఎస్సీ విడుదల హర్షనీయం: కాంగ్రెస్



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెగా డీఎస్సీ ద్వారా 11,062 టీచర్ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేయడం హర్షణీయమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నూకల బాల్రెడ్డి, జంగిటి విద్యనాథ్, జిల్లెల దయాకర్ రెడ్డిలు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాలు అనే ప్రధాన డిమాండ్లతో సాగిన ఉద్యమం నుంచి ఏర్పడిన తెలంగాణలో మొదటి సీఎంగా గద్దెనెక్కిన కేసీఆర్ కు 9 ఏళ్లలో మెగా డీఎస్సీ ప్రకటించడానికి ధైర్యం రాలేదని , డైనమిక్ సీఎం రేవంత్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన నుండి అనేక సంచలన నిర్ణయాలు తీసుకుంటూ ప్రజల కష్టాలు తెలిసిన నాయకుడిగా యువతకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తున్నారన్నారు. ఇటీవలే పోలీస్ ఉద్యోగాలు, గురుకుల టీచర్ ఉద్యోగాలు , నర్సింగ్ ఉద్యోగాలకు ఫలితాలు వెల్లడించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం 5089 పోస్టులతో జారీ చేసిన పాత నోటిఫికేషన్ రద్దు చేస్తూ తాజాగా 11,062 పోస్టులకు డీఎస్సీ విడుదల చేశారు. ఎంతో కాలంగా మెగా డీఎస్సీ కోసం ఎదురుచూస్తున్న యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

# ప్రైవేట్ ఆస్పత్రి దౌర్జన్యాన్ని నిరసిస్తూ....ఎంసీపీఐయూ రాష్ట్ర నాయకుడు ఆత్మహత్యాయత్నం

**యాజమాన్యం నుండి నాకు ప్రాణహాని ఉంది మట్టయ్య**

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణం ఇస్లాంపురంలోని ప్రైవేట్ ఆస్పత్రి యాజమాన్యం దౌర్జన్యాన్ని నిరసిస్తూ ఎంసిపిఐయూ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వస్కుల మట్టయ్య గురువారం ఆస్పత్రి ముందు పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఆసుపత్రిలో జరుగుతున్న అక్రమాలపై బాధితుడి పక్షాన ఇటీవల వైద్య ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేయగా ఢిల్లీ నుంచి డాక్టర్ డివి రావు అడ్వకేట్ గురువారం మధ్యాహ్నం ఫోన్ చేసి యాజమాన్యానికి క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో నువ్వు మిర్యాలగూడలో తిరగలేవని బెదిరించడంతో పాటు నానా దుర్భాషలాడడంతో మనస్థాపానికి గురై పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పాటు ఆసుపత్రి ముందు ఆత్మహత్య చేసుకున్నందుకు ప్రయత్నించానని మట్టయ్య తెలిపారు. ఆసుపత్రి ముందు బైఠాయించి నిరసన తెలిపి ఆత్మహత్య చేసుకునేందుకు ప్రయత్నించగా స్థానికులు అడ్డుకున్నారని ఆ తర్వాత పోలీసులు తమను అక్కడికి తీసుకెళ్లారని తెలిపారు. స్థానిక గణేష్ మార్కెట్ వద్ద అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన విలేకరులతో మాట్లాడుతూ మిర్యాలగూడ మండలంలోని అవంతిపురం గ్రామానికి చెందిన ప్రవీణ్ కుమార్ బాధితుడుకు జరిగిన అన్యాయంపై ఇటీవల వైద్య ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేశానని తెలిపారు. ఈ విషయంపై అధికారులు విచారణ జరపకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. గురువారం మధ్యాహ్నం 9949273624 నెంబర్ నుంచి తనకు కాల్ వచ్చిందని ఢిల్లీ నుంచి డాక్టర్.డివి రావు అడ్వోకెట్ గా మాట్లాడుతున్నానని చెప్పి వెంటనే రివర్ ఆస్పత్రి యాజమాన్య వద్దకు వెళ్లి క్షమాపణ చెప్పాలని హేచరించి నట్టు



తెలిపారు. లీగల్ నోటీసు పంపించానని వెంటనే వెళ్లి క్షమాపణ చెప్పాలని లేకపోతే మిర్యాలగూడలో తిరగనివ్వనని బెదిరించినట్టు పేర్కొన్నారు. నాకెందుకు లీగల్ నోటీస్ పంపిస్తారు. నేనేమి తప్పు చేశానని అడిగాగా ఇష్టం వచ్చినట్లు అసభ్యకరంగా దూషించినట్లు తెలిపారు. ఎస్సీలపై గతంలో దాడులు చేసిన సంఘటనలు ఉన్నాయని, దాన్ని దృష్టిలో ఉంచుకొని మనస్థాపానికి గురై కన్నా నేనే చనిపోతే బాగుంటుందని



భావించి ఆసుపత్రి ముందు ఆత్మహత్యానికి పాల్పడినట్లు తెలిపారు. ఆస్పత్రి యాజమాన్యం రవీందర్రెడ్డి, వీరారెడ్డి సైదిరెడ్డి, న్యాయవాది డివి రావు డాక్టర్ సంపత్ కుమార్ లతో తనకు ప్రాణహాని ఉందని ఆవేదన వ్యక్తం చేస్తు వారి నుండి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. అన్యాయంగా తనను వేధిస్తున్న ఆసుపత్రి యాజమాన్యంపై న్యాయవాదిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట పార్టీ నాయకులు కాశీ, భరత్, కిరణ్, అనిల్, వినయ్ ఉన్నారు.

# ఆస్తి పన్ను పై 90% వడ్డీ మాఫీ: బల్దియా ఇంచార్జ్ కమీషనర్ ప్రావిణ్య

**వరంగల్, అక్షిత బ్యూరో:**

ఆస్తి పన్ను పై 90% వడ్డీ మాఫీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని బల్దియా ఇంచార్జ్ కమీషనర్ పి. ప్రావిణ్య అన్నారు. మున్సిపాలిటీల్లో ప్రాపర్టీ ట్యాక్స్ బకాయిలపై విధించిన వడ్డీలో 90 శాతం మాఫీచేస్తూ ఎంఏయూడీ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్ ఉత్తర్వులు జారీ చేశారని, 2023- 24 ఆర్థిక సంవత్సరానికి చెందిన వడ్డీ మాఫీ 90 % చేస్తున్నట్లు, మిగతా 10 శాతం వడ్డీని వన్ టైమ్ సెటిల్ మెంట్(ఓ టి ఎస్)లో భాగంగా చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. జీ ఓ జారీ కి ముందు ప్రస్తుత ఆర్థిక సం.లో 2024 మార్చి వరకు వడ్డీ/పెనాల్టీ లతో సహా మొత్తం ఆస్తి పన్ను బకాయిలు చెల్లించిన పన్ను చెల్లింపుదారులందరికి కూడా ఈ స్కీమ్ వర్తిస్తుందని, వారు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,చెల్లించిన 90% వడ్డీ భవిష్యత్తు (తదుపరి)బిల్లులో సర్దుబాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సదవకా శాన్ని నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కమీషనర్ కోరారు.



# మంత్రి తుమ్మలకు మెడికల్ కాలేజీ శాశ్వత భవన నిర్మాణాల ప్లాన్ వివరించిన సంస్థ ప్రతినిధులు

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**



ఖమ్మం మెడికల్ కాలేజీ నిర్మాణ సంస్థ ప్రతినిధులు ద్రుమతారు కన్సల్టెన్సీ వారు రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని కలిసి ఖమ్మం జిల్లాలో చేపట్టే మెడికల్ కాలేజీ శాశ్వత భవన నిర్మాణాల గురించి వివరించడం జరిగింది. ఈ సందర్భముగా మంత్రి మాట్లాడుతూ ఇప్పటికే మెడికల్ కళాశాలలో మొదటి విద్యా సంవత్సరము ఆరంభించబడినందున ఈ నిర్మాణాలు త్వరితగతిన పూర్తిచేయాలని అదే విధంగా భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని నిర్మాణాలు చేపట్టాలని ఆదేశించారు. ప్రస్తుతం మెడికల్ కళాశాల నిర్వహణకు పాత కలెక్టరేట్ భవనాన్ని వాడుతున్నరని కొత్త భవన నిర్మాణానికి 5 ఎకరాల స్థలం అందుబాటులో ఉన్నదని మెడికల్ కళాశాల భవనము వసతి గృహము ప్రిన్సిపాల్ క్వార్టర్స్ నిర్మాణాలు చేపట్టుచున్నామని సంస్థ ప్రతినిధులు తెలుపగా జిల్లా కలెక్టర్ ఖమ్మంని సంప్రదించి భవిష్యత్తు అవసరాలకు సరిపడ నిర్మాణాలు అనగా రెసిడెంట్ డాక్టర్స్ భోధన సిబ్బంది వసతి గృహాలు మెడికల్ కాలేజీ అనుబంధ భవన నిర్మాణాలు వీటన్ని%శీ%టినీ పరిగాణలోనికి తీసుకొని అందుబాటులో ఉన్న స్థల వైశాల్యమును బట్టి పుర ప్రముఖుల అభిప్రాయాలను సేకరించి నిర్ణయం తీసుకొని ఆధునిక హంగులతో విశాల ప్రదేశంలో నిర్మాణం జరగాలని రాష్ట్రంలోని ఒక ప్రముఖ వైద్య కళాశాలగా ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాలను రూపొందించాలని నిర్మాణ సంస్థ ని ఆదేశించడం జరిగింది.

# సూరంపల్లి పై దాడి ఖండించిన ఆఫ్ జిల్లా ఇంచార్జ్ తిరుమలరావు

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**



ఖమ్మం జిల్లా కొణిజర్ల సర్పంచ్ కాంగ్రెస్ నాయకుడు సూరంపల్లి రామారావు పై దాడి వ్యూహాత్మకంగా జరిగిందేనని ఆమ్ ఆద్మీ పార్టీ ఖమ్మం పార్లమెంటు ఇన్చార్జి నల్లమోతు తిరుమల రావు ఆరోపించారు. సూరంపల్లి రామారావు పై జరిగిన దాడిని ఆమ్ఆద్మీపార్టీ ఖండిస్తుందని తెలిపారు. కిమ్స్ ఆస్పత్రిలో పరామర్శించిన అనంతరం గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతంలో అసెంబ్లీ ఎన్నికల కు ముందు దాడి జరిగినప్పటికీ నిందితులను గుర్తించడంలో పోలీసులు వైఫల్యం చెందారని ఫలితంగా రెండవసారి ఆయన్ను హత మార్చే ప్రయత్నం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. కొణిజర్ల మండలం వైరానియోజికవర్గం లో మంచి ప్రజాదరణ కలిగిన నేతగా సూరంపల్లి ఎదగడం ఇష్టం లేని రాజకీయ ప్రత్యర్థుల కుట్ర కోణం కూడా ఈ హత్యాయత్నం వెనుక దాగి ఉండే అవకాశం ఉన్నందున అన్ని కోణాల నుంచి దర్యాప్తు జరపాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రెండవసారి జరిగిన దాడిలో సిసి పుటేజిలు కూడా తప్పించుకునేలా నిందితులు ప్రయత్నాలు చేయడం ప్రొపెషనల్ గ్యాంగ్ లతో దాడి చేయించారని స్పష్టం అవుతుందని అన్నారు. పదే పదే దాఢులకు గురవుతున్న సూరంపల్లి రామారావు కు నామినేట్ పదవికల్పించి పోలీసు రక్షణ ఇవ్వాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం పై ఉందని ఆయన తెలిపారు.

# విజయసంకల్ప సభ జయప్రదం చేయండి...!

## బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు చిమ్ముల నరేందర్ రెడ్డి....!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**



భారతీయ జనతాపార్టీ (బీజేపీ) తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో మరోసారి మోడీ సర్కార్ నినాదం తో చేపట్టిన "విజయ సంకల్ప యాత్ర తొర్రూరు కు చేరుకుంటున్న సందర్భంగా తొర్రూరు పట్టణంలో విజయసంకల్ప సభ ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ బహిరంగసభ లో కేంద్ర సామాజిక న్యాయం సాధికారత మంత్రి నారాయణ స్వామి మరియు మాజీ మంత్రి ఈటెల రాజేందర్ లు ముఖ్య అతిథులు గా హాజరవుతున్నారు. అని,బీజేపీ శ్రేణులు, అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి జయప్రదం చేయాలని జనగామ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దేశమంత రెడ్డి ఆదేశాల మేరకు బచ్చన్నపేట మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు చిమ్ముల నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కొమురవెల్లిలో మొదలై చేర్యాల, బచ్చన్నపేట, జనగామ మీదుగా తొర్రూర్ వరకు ఈ విజయ సంకల్ప యాత్ర ఉంటుందని బచ్చన్నపేటలో బైక్ ర్యాలీలో బిజెపి నాయకులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ మరో సారి అఖండ విజయం సాధించడం కోసం తెలంగాణ బీజేపీ సర్వ శక్తులను కూడగట్టుకుని రాష్ట్ర వ్యాప్తంగా బస్సు యాత్ర చేపట్టి కేంద్రం లో ప్రధాని నరేంద్ర మోడీ పేదల సంక్షేమం కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దొంతుల చంద్రమౌళి, మండల ప్రధాన కార్యదర్శి జూకటి గణేష్ , బిజెపి మండల నాయకులు సందెల రాములు పురాణం రాంబాబు, కంటెం బాలరాజు, సిరిపురం మీనయ్య ఎండి ఇక్బాల్, ఎండి షంషీర్, ఉట్కూరు కిషన్, నరి, రమేష్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# ఆకునూరు నూతన గ్రామ కమిటీల ఎన్నిక

**చేర్యాల,ఫిబ్రవరి 29 అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గం ఇన్చార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం చేర్యాల మండలంలోని ఆకునురు గ్రామంలో మండల ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో నూతన గ్రామ కమిటీలను ఎన్నుకోవడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ శాఖ అధ్యక్షునిగా అకుల రాజు, ఇందిరమ్మ కమిటీ అధ్యక్షునిగా ఎండి హైమద్, యూత్ అధ్యక్షునిగా ఉడుత బాలరాజు, ఉపాధ్యక్షులుగా జంగిటి వేణు, దప్పు రాజేందర్,తదితరులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు పిఏసి ఎస్ డైరెక్టర్ కొమ్మురవి, కొమురవెల్లి ఆలయ డైరెక్టర్ చీపురు బిక్షపతి, సీనియర్ నాయకులు మంజ మల్లేశం,రంగు శివశంకర్ గౌడ్, నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ కర్క సంతోష్ రెడ్డి,మండల యూత్ కాంగ్రెస్ నాయకులు భూమని బాలరాజు, గ్రామ నాయకులు కరెడ్ల మాధవరెడ్డి, వెలగల రఘువీర్, తాటికొండ రాములు, మంతపురి సత్యం, జంబల వెంకటరెడ్డి, అందే నాని, శనిగరం నరేందర్, సుంకరి రాజు, శ్రీకాంత్, చంద్రం,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# డీఎస్సీ ద్వారా పోస్టులను భర్తీ చేయడం హర్షించదగ్గ విషయం - సాల్వేరు ప్రవీణ్ కుమార్

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 83 రోజులలోనే డీఎస్సీ నోటిఫికేషన్ ద్వారా 11062 పోస్టులను భర్తీ చేయడం హర్షించదగిన విషయమని యాదాద్రి యూత్ కాంగ్రెస్ నాయకులు సాల్వేరు ప్రవీణ్ కుమార్ అన్నారు. సీఎం రేవంత్ పాలన ప్రజా పాలనకు, ప్రజా ప్రభుత్వానికి నిదర్శనం అని అన్నారు. పదేళ్లు పాలించిన గత ప్రభుత్వం ఎన్నికల ముందు 5089 పోస్టులకు మాత్రమే నోటిఫికేషన్ వేసిందని అన్నారు.

# దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ను కలిసిన శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జగదీశ్వర్ గౌడ్

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

తెలంగాణ రాష్ట దేవాదాయశాఖ మంత్రివర్యులు శ్రీమతి. కొండా సురేఖ ని సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్ ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లడుతూ రాబోయే చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయావకాశాలు ఇతర పార్టీల స్థితి గతుల గురించి చర్చించారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు ధీమాను జగదీశ్వర్ గౌడ్ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మీనారాయణ,వాసు,కొఠారి వెంకటేష్,కావూరి ప్రసాద్, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.



# పాత పెన్షన్ కై ఉద్యోగుల చూపు

## పదేళ్ల కేసీఆర్ పాలనలోనూ ఉద్యోగులను నయవంచన
## రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కీలకం కానున్న రెండు లక్షల సిపిఎస్ ఉద్యోగ కుటుంబాల ఓట్లు
## తెలంగాణ రాష్ట్ర సిపిఎస్ ఉద్యోగుల సంఘం, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి..నాగవెల్లి ఉపేందర్



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

పాత పెన్షన్ సాధనకై పదేళ్లుగా పోరు. ఇదిగో అదిగో అంటూ కేసీఆర్ కాలయాపన చేస్తూ ఉద్యోగులను నయవంచన చేసిండు. ఫ్రెండ్లీ ప్రభుత్వ మంటూనే కేసిఆర్ మోసం చేశారని, కాంగ్రెస్ సర్కార్ పై గంపెడు ఆశలతో ఉన్నామని తెలంగాణ రాష్ట్ర సిపిఎస్ ఉద్యోగుల సంఘం, రాష్ట్ర సంయుక్త కార్యదర్శినాగవెల్లి ఉపేందర్ ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకై చేపట్టిన చారిత్రాత్మక సకల జనుల సమ్మె, సాగర హారం తదితర అన్నీ ఉద్యమాలకు కేంద్ర బిందువుగా నిలిచామన్నారు.తెలంగాణసాధించుకున్నప్పటికి మా సమస్యల పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.బిఆర్ఎస్ ప్రభుత్వం మాది ఎంప్లాయిస్ ఫ్రెండ్లీ ప్రభుత్వం అంటూనే వారు అధికారంలో ఉన్న పదేళ్లు మా సమస్యలు పరిష్కారిచకుండా ఉద్యోగులను మోసం చేశారన్నారు. సెప్టెంబర్ 1 ,2004 తరువాత నియామకమైన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని ప్రవేశ పెట్టడం వల్ల సుమారు 30 సంవత్సరాల పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేస్తూ ప్రజా పాలనలో ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా, క్రియాశీలక పాత్ర పోషించిన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పదవీవిరమణ అనంతరం వృద్ధాప్యంలో పెన్షన్న సౌకర్యం,హెల్త్ కార్డులు లేక ఆర్థిక,అనారోగ్య సమస్యలతో అప్పులు చేసి మానసిక ఆందోళన చెందుతున్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలన్నారు. మరణించిన, పదవీ విరమణ పొందిన సిపిఎస్ ఉద్యోగుల కుటుంబాల పరిస్థితి అత్యంత దయనీయంగా ఉందని, వెంటనే సీపిఎస్ విధానం రద్దుచేసి ఆయా కుటుంబాలకు పాతపెన్షన్ విధానాన్ని వర్తింపజేస్తూ ఆయా కుటుంబాలను ఆదుకోవాలన్నారు.ఇటీవల దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అన్ని రాష్ట్రాల్లో సి.పి.ఎస్ విధానాన్ని రద్దు చేశారని, మన రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో నందు సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తామని హామి ఇవ్వడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా అధికారంలోకి రాగానే సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాతపెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని వరంగల్ మీటింగ్ లో బహిరంగ ప్రకటన చేశారని కావున వారిపై సంపూర్ణ విశ్వాసంతో గత అసెంబ్లీ ఎన్నికల్లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా సిపిఎస్ ఉద్యోగులు కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు తెలిపారన్నారు.ప్రస్తుత జీవన విధానంలో పెరిగిన ధరల దృష్ట్యా ఒక సాధారణ ఉద్యోగి తన సర్వీసులో తమ కుటుంబాన్ని పోషించికుంటూ స్వంత ఇంటిని నిర్మించుకోవడమే కష్టంగా మారిందని రిటైర్మెంట్ అనంతరం వృద్ధాప్యంలో పెన్షన్ సౌకర్యం లేక వృద్ధాప్య జీవితానికి సామాజిక భద్రత కరువైందని,రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ శాఖల్లో ఉన్న 2లక్షల పైచిలుకు సి.పి.ఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయ కుటుంబాల ఆకాంక్ష మేరకు ఈ సమస్యను ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొంటున్న అత్యంత ఆవశ్యమైన సమస్యగా గుర్తించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అతి త్వరలోనే రాబోయే పార్లమెంట్ ఎన్నికల లోపే సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ పునరుద్ధరంచాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు కు ఆహ్వాన పత్రిక అందజేసిన దేవాలయ కమిటీ...

**నంగునూరు, అక్షిత ప్రతినిది:**

నంగునూరు మండల పరిధిలోని ఖాతా గ్రామంలో శ్రీమ త్రిపుర సుందరి సహిత శ్రీ మహాదేవ స్వామి వారి 46వ సంవత్సర మహాశివరాత్రి కళ్యాణ మహోత్సవం ఈ నేల 5 మొదలు కొని ఇదే నేల శనివారం 9 వరకు బ్రహ్మాండంగా అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో జరిగే కళ్యాణ మహోత్సవానికి మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ను తప్పకుండా రావాలని ఆహ్వాన పత్రిక దేవాలయ కమిటీ అందజేశారు. తాత గుట్ట పైన శంభు దేవునిగా అవతరించిన శ్రీ పార్వతిశంకురుల కళ్యాణం ఎంతోచక్కగా నిర్వహించబడు తుందన్నారు. శివరాత్రి రోజు జరిగే ఈ జాతరకు మండల ప్రజలు కూడా అందరూ కూడా ఆహ్వానితులే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖాతా గ్రామ మాజీ సర్పంచ్ చల్ల దేశమంత రెడ్డి, ఖాతా గ్రామ మహాదేవుని దేవాలయ కమిటీ చైర్మన్ సూర్య ప్రకాష్, మరియు కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# క్షత్రియ యూత్ ఫెడరేషన్ వారి అధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ మెటీరియల్ పంపిణీ



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

. హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని నిజాంపేట్ రోడ్డులో గల జిల్లా పరిషత్ హైస్కూల్ లో అల్లూరి సీతారామరాజు జ్ఞాపకార్థం క్షత్రియయూత్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో పదవ తరగతి చదువుతున్నటువంటి విద్యార్థిని, విద్యార్థులకు 92 మందికి ఎగ్జామ్ ప్యాడ్, జామెంట్రీ బాక్స్, పెన్నులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ సాయి కుమార్ తో కలిసి అందజేసిన హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థుల జీవితానికి మూలస్తంభం లాంటిదని పట్టుదల క్రమశిక్షణ అలవర్చుకొని శ్రద్ధగా చదువుకొని పదవ తరగతిలో మంచి ఉన్నత స్థాయిలో ఉత్తీర్ణత సాధించి తమ తల్లిదండ్రులకు పాఠశాలకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఆత్మస్థైర్యంతో ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలని, మంచి మార్కులతో విజయాలను అందుకోవాలని అన్నారు. విద్యతోనే బంగారు భవిష్యత్తు సాధ్యమవుతుందని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా ఇలాంటి మంచి కార్యక్రమం చేపట్టిన క్షత్రియ యూత్ ఫెడరేషన్ వారిని ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.

# ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి పొంగులేటి

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు.అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సాగర్ ఆధ్వర్యంలో జరిగిన ఆవిష్కరణ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ప్రైవేటు టీచర్ల న్యాయమైన డిమాండ్లు ఇండ్ల స్థలాలు హెల్త్ కార్డులు ప్రమాద బీమా లాంటి సౌకర్యాలను ప్రభుత్వం కల్పించి తప్పకుండా వారిని అన్ని విధాల ఆదుకుంటామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కాంతారావు మాట్లాడుతూ తమ సమస్యలపై సానుకూలంగా స్పందించిన పొంగులేటి కి కృతజ్ఞతలు తెలియపరిచారు.ఈ కార్యక్రమంలో టిపిటిఏ డివిజన్ అధ్యక్షులు వెంకట్ జిల్లా లీగల్ అడ్వైజర్ శ్రీనివాస్ జిల్లా కోఆర్డినేటర్ సలీం పాషా జిల్లా నాయకులు వెంకన్న అశోక్ అంబాదాస్ సుధాకర్ మల్లికార్జున్ శ్యాంసన్ రవి మురళి వెంగళరావు తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి వలసలు

**కాంగ్రెస్ పార్టీలో చేరిన కుటుంబాలకు అండగా ఉంటాం**

**కోదాడ శాసనసభ్యులు ఉత్తం పద్మావతి రెడ్డి**

**కోదాడ అక్షిత ప్రతినిధి**

బేతవోలు గ్రామ అధ్యక్షులు అజయ్ కుమార్ మాజీ సర్పంచ్ చంద్రకళ నాగయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు ముసుకుల వీరారెడ్డి ఆధ్వర్యంలో ఈరోజు బేతవోలు గ్రామానికి చెందిన ఒకటో వార్డు మెంబర్ కిత సుజాత పాపారావు టిఆర్ఎస్ పార్టీ కి రాజీనామా చేసి స్థానిక శాసనసభ్యులు ఉత్తం పద్మావతి రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినారు ఈ సందర్భంగా శాసనసభ్యులు పద్మావతి రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరిన కుటుంబాలకు అండగా ఉంటామని అన్ని విధాలుగా వారి నీ ఆదుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకట్ రెడ్డి ఎంపీటీసీలు సైద బాబు ధనయ్య సత్యనారాయణ నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు


**నాంపల్లి, అక్షిత న్యూస్:**

ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర పరీక్షలు గురువారం ప్రశాంతంగా జరిగినట్లు నాంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల చీఫ్ సూపరింటెండెంట్ (సి ఎస్)ఈ.రజినీకాంత్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ (డివో )ఈ.సంపత్ రావులు తెలిపారు. రెండో రోజు జరిగిన తెలుగు సంస్కృతం పరీక్షలకు 388 మంది హాజరు కావాల్సి ఉండగా, 379 మంది హాజరయ్యారు. గురువారం నాటి పరీక్షలను ఫ్లయింగ్ స్క్వాడ్ బాలాజీ నాయక్ బృందం ఆకస్మిక తనిఖీలు చేశారు.

# వధువరులకు శుభాకాంక్షలు తెలియజేసిన డా. సత్యం శ్రీరంగం.

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

కూకట్ పల్లి నియోజకవర్గం ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి ఆహ్వానం మేరకు బేగంపేట్ ప్యాలస్ లో వారి




మేనకోడలు వైష్ణవి సంపత్ ల వివాహ మహోత్సవానికి హాజరై వధువరులకు శుభాకాంక్షలు తెలియజేసిన పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. ఈ కార్యక్రమంలో ఏ, బి బ్లాక్ అధ్యక్షులు పి. నాగిరెడ్డి, తూము వేణు, డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజపుత్, మేకల రమేష్, మహేష్ యాదవ్, కుక్కల రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర్ రావు, టోచర్, నర్సింగ్ రావు, బేగంపేట్ రమేష్, జైపాల్, నరసింహ యాదవ్, ఎండీ పార్వేజ్, అక్తర్, జాన్ అబ్రహం, కుక్కల రాజు ముదిరాజ్, సూరజ్ తివారి, వర్కింగ్ ప్రెసిడెంట్స్ గోవింద్ గౌడ్, రాము, పవన్, జిబిన్, యూత్ ప్రెసిడెంట్ భరత్, రేణుక, మారుతి, షాలిని, అరుణ్ గౌడ్, సురేష్ మరియు పెద్ద ఎత్తున నాయకులు పాల్గొన్నారు.

**సూర్యాపేట జిల్లా మునగాల మండలం ముకుందాపురం వద్ద కరెంటు స్తంభాలు లేకపోవడంతో ఓ రైతు తాటి మొద్దులే స్తంభాలుగా ఉపయోగిస్తున్న దృశ్యాలు**

**సూర్యాపేట/ అక్షిత ప్రతినిధి :**







# మైనర్ డ్రైవింగ్‌లపై ప్రత్యేక దృష్టి : ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

మైనర్ డ్రైవింగ్‌లపై ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టారని ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు తెలిపారు. ఇటీవల కాలంలో రోడ్డుప్రమాదాల సంఖ్య గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారని తెలిపారు.రోడ్డు ప్రమాదాలకు ముఖ్యకారణం చాలా మంది మద్యం తాగి వాహనాలు నడపడం కాగా మరొకటి మైనర్ల డ్రైవింగ్ అని పెర్కొన్నారు. కొద్దిరోజులుగా విద్యార్థులు మైనర్లు బైకులు కార్లు నడుపుతూ వరుసగా ప్రమాదాల బారిన పడుతున్నారని తెలిపారు.ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించిన ట్రాఫిక్ పోలీసులు వాహనాలు నడుపుతూ పట్టుబడ్డ 59 మైనర్ల వాహనాలను సీజ్ చేసి వారి తల్లిదండ్రులు సమక్షంలో కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. వాహనాలు ఇచ్చి ప్రోత్సహించడం వల్ల తెలిసీ తెలియని డ్రైవింగ్ చేస్తున్నారన్నారని దీంతో ప్రమాదాల గురువుతున్నారని తెలిపారు. తరచూ మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుపడితే కఠినంగా చర్యలు తీసుకోవడం జరుగుతుం దన్నారు. ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు తెలియని మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని తల్లిదండ్రులను వాహనాల యజమానులను సూచించారు. ఏదైనా జరగరాని సంఘటన జరిగితే ఆ కుటుంబం జీవితాంతం బాధపడాల్సి వస్తుందని పిల్లలను రోడ్డు ప్రమాదం ద్వారా దూరం చేసుకోవడం తల్లిదండ్రులకు తీరని లోటన్నారు. మైనర్ డ్రైవింగ్ రోడ్డు ట్రాఫిక్ నిబంధనలు గురించి అన్ని పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థులకు రోడ్ సేఫ్టీ ఎడ్యుకేషన్ క్లాసెస్ లో అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. తద్వార విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.అదేవిధంగా ఈరోజు నెంబరు ప్లేట్ లేకుండా తిరుగుతున్న 54 వాహనాలను సీజ్ చేశారు. నెంబర్ ప్లేట్ తీసుకొచ్చిన వాహనదారులకు తిరిగి వాహనాలు అప్పగించారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ మోహన్ రావు ఎస్సై రవి ఆర్ఎస్సై పాల్గొన్నారు.

# చేర్యాల మున్సిపాలిటీ బడ్జెట్ ప్రత్యేక సమావేశం

## –ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పల్లా

**చేర్యాల,ఫిబ్రవరి 29 అక్షిత ప్రతినిధి:**

చేర్యాల మున్సిపాలిటీ కార్యాలయంలో గురువారం మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూప రాణి అధ్యక్షతన మున్సిపల్ బడ్జెట్ ప్రత్యేక సమావేశ సమావేశాన్ని ఏర్పాటు చేయగా, ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి హాజరైనారు. ఈ బడ్జెట్ సమావేశంలో చేర్యాల పురపాలక సంఘం యొక్క 2023 –24 యొక్క బడ్జెట్ 21.97 కోట్లు ప్రతిపాదించగా ప్రస్తుతం 10.8 కోట్లకి సవరించడం జరిగిందని తెలిపారు. ఇందులో ఆస్తి పన్ను ద్వారా ఆదాయం 1. 87 కోట్లు రాగా ఇతర ఆదాయం(అద్దెల ద్వారా పబ్లిక్ హెల్త్ మరియు టౌన్ ప్లానింగ్ ద్వారా)1. 34 కోట్లు కాగా మొత్తం జనరల్ ఫండ్ ఆదాయం 3.21 కోట్లు మరియు డిపాజిట్ అండ్ లోన్స్ ద్వారా ఆదాయం 5.30 కోట్లుగా, ఇతర గ్రాండ్స్ ద్వారా 2. 37 కోట్లు. 2023 –24 సంబంధించిన వ్యయం 21.96 కోట్లుగా ప్రస్తుతం 10.87 కోట్లకి సవరించడం జరిగిందని, ఇందులో మున్సిపల్ జనరల్ ఫండ్ వ్యయం అనగా వర్కర్స్ జీతాలు, పారిశుధ్యం, విద్యుత్ ఛార్జీలు మరియు హరిత వ్యయం, ఇంజనీర్ వ్యయం 3.20 కోట్లు. డిపాజిట్స్ అండ్ లోన్స్ వేయం 5.30 కోట్లు కాగా, ఇతర గ్రాండ్స్ వ్యయం 2.37 కోట్లు కాగా, 2024 –25 సంవత్సరానికి అంచనా ఆదాయం 15.79 కోట్లు గా వ్యయం 15.78 కోట్లుగా ఈ సమావేశంలో ఆమోదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి, కౌన్సిలర్లు మంగోల్ చంటి , ఆడెపు నరేందర్, యాట కనకవ్వ, ఉడుముల ఇన్నమ్మ, సందుల సురేష్, తుమ్మలపల్లి లీలా, ముస్త్యాల తార, పచ్చిమట్ల సతీష్, కో ఆప్షన్ సభ్యులు ముస్త్యాల నాగేశ్వరరావు, పచ్చిమట్ల అంజనీదేవి, జేబా బేగం, యారవ ఆరోగ్య రెడ్డి, మరియు కమిషనర్ తన్నీరు రమేష్ , మేనేజర్ జె ప్రభాకర్,ఏఈ పాషికంటి శ్రీకాంత్, రాములు మరియు సిబ్బంది పాల్గొన్నారు.